పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 58 | శుక్రవారం 29-5-2026 | పేజీలు 12 | వెల 5/-

# ఎన్టీఆర్.. ఓ స్ఫూర్తి





**హైదరాబాద్ సిటీ, మే 28**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఇందిరమ్మ స్ఫూర్తి, ఎన్టీఆర్ ఆలోచనా విధానం కనిపిస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాసంక్షేమం విషయంలో స్ఫూర్తి పొందడంలో తమకు ఇందిరమ్మ ఎంత ముఖ్యమో, ఎన్టీఆర్ కూడా అంతే ముఖ్యమని చెప్పారు. ఇందిరమ్మ ఒక తరం అయితే ఎన్‌టీఆర్ ఒక శకమని, వారిద్దరి మేలు కలయికే ఈ నాటి కాంగ్రెస్ ప్రజాపాలన అని వ్యాఖ్యానించారు. నిరుపేదల అభ్యున్నతిని వారి ఆదర్శంతోనే కొనసాగిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గురువారం రేవంత్ అమీర్‌పేట మైత్రి వనం చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన జయంతి సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశ చరిత్రలో ముగ్గురు జాతి రత్నాలను స్మరించుకోవాలని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్, ఉక్కుమహిళ ఇందిరాగాంధీల తర్వాత మూడో వ్యక్తి తెలుగు జాతి గర్వించదగ్గ నేత ఎన్‌టీఆర్ అన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు సమాన హక్కులు కల్పించింది అంబేడ్కర్ అయితే, భూస్వాముల వద్ద లక్షల ఎకరాల భూమిని తీసుకొని నిరుపేదలకు భూములిచ్చి గౌరవాన్ని కల్పించింది ఇందిర అన్నారు. యుద్ధంలో భారత ప్రధానమంత్రుల లొంగుబాటును చూస్తున్నామని, 1971లో ఇందిర పాకిస్థాన్ మీద యుద్ధం గెలిచి బంగ్లాదేశ్‌ను విముక్తం చేశారని చెప్పారు. భారత రాజకీయాలలో వేలు పెట్టొద్దని అమెరికా అధ్యక్షుడినే హెచ్చరించిన ఉక్కు మహిళగా అభివర్ణించారు. నీతి, నిజాయితీ, నిబద్ధత, ఉక్కు సంకల్పం ఉన్న నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారంటే ఆయన ఎన్టీఆరేనన్నారు. ఆయన తెలుగు జాతి గర్వించదగ్గ బిడ్డ అని వ్యాఖ్యానించారు. మానవ మనుగడ ఉన్నంత కాలం ఆ ముగ్గురి కీర్తి ప్రతిష్ఠలు ఉంటాయని చెప్పారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ వ్యక్తికి హైదరాబాద్ నడిబొడ్డున విగ్రహం ఎందుకని ప్రశ్నిస్తున్నారని రేవంత్ ప్రస్తావించారు. అన్నగారు కులం, మతం, ప్రాంతం, భాషలకు అతీతంగా దేశం గర్వించదగ్గ నేత అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన అందిస్తున్న తమ ప్రభుత్వం ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జీవితకాలం గుర్తుండిపోయే మధుర సంఘటన అని వ్యాఖ్యానించారు. ఎవరు ఏమనుకున్నా, ఎవరు ఎలాంటి విమర్శలు చేసినా భయపడ దలచుకోలేదని చెప్పారు. పీవీ నరసింహరావు, మర్రి చెన్నారెడ్డి, శివశంకర్, వెంకటస్వామి లాంటి నేతలను ఇందిరాగాంధీ అందిస్తే, మండవ వెంకటేశ్వర్‌రావు, తుమ్మల నాగేశ్వర్‌రావు, మాధవరెడ్డి, జానారెడ్డి, దేవేందర్‌గౌడ్, కడియం శ్రీహరి, మోత్కుపల్లి నర్సింహులు వంటి నేతల్ని ఎన్టీఆర్ పరిచయం చేశారన్నారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది కూడా ఎన్టీఆరేనని గుర్తు చేశారు. అన్న నీడన బతికిన మీరు వారిని తక్కువ చేసి మాట్లాడడం మంచిదా? అని ప్రశ్నించారు. ఆయన పేరు పెట్టుకుని చలామణి అవుతున్న నకిలీ నాయకుల ఆలోచనలు ఎలా ఉంటున్నాయో చూస్తూనే ఉన్నామని కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎన్‌టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే ఇప్పటి ఇందిరమ్మ ఇళ్ల పథకమని, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకమే మెరుగుపరచి సన్న బియ్యం పథకంగా మార్చామని చెప్పారు. ఎన్‌టీఆర్ జనతా వస్త్రాల తరహాలోనే ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు ఇస్తున్నామని ప్రస్తావించారు. వైఎ?సప్రకటించిన రైతులకు ఉచిత కరెంటుకు స్ఫూర్తి ఎన్‌టీఆర్ పెట్టిన రూ.50కే హార్స్ పవర్ అని చెప్పారు. బలహీన వర్గాలు అన్న ఆశీర్వాదంతోనే పాలకులుగా మారారని చెప్పారు. పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దుచేసి తెలంగాణకు విముక్తి కల్పించిన ఘనత ఎన్‌టీఆర్‌ది అన్నారు. తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటం స్ఫూర్తితోనే ఇందిరమ్మ దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు భూములు పంచిందన్నారు. మహిళలకు రిజర్వేషన్లు ఉండాలని రాజీవ్‌గాంధీ నిర్ణయం తీసుకుంటే దానిని అమలు చేసిన నాయకుడు ఎన్‌టీఆర్ అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని, శాసనసభ, లోక్‌సభలో 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే అంశానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ మహిళలకు ఇచ్చేలా ముందుకు వెళ్తామన్నారు. విద్యావంతులైన పాతికేళ్ల యువకులకు ఎన్‌టీఆర్ రాజకీయ అవకాశాలు కల్పించారని, తాము కూడా అదే ఆలోచనతో ముందుకు వెళ్తున్నామని ప్రకటించారు. మందుల సామేల్, వెడ్మ బొజ్జు లాంటి పేదలకు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేలు చేశామని, క్రీడాకారుడు అజారుద్దీన్, బీసీ వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి, విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో ఉన్న పొన్నం ప్రభాకర్ తమ మంత్రివర్గ సహచరులుగా ఉన్నారని ప్రస్తావించారు. 1994 నుంచి రాష్ట్రంలో ప్రతీ ప్రభుత్వం రెండు సార్లు అధికారానికి వచ్చిందని, 2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెసే అధికారంలో ఉంటుందని ప్రకటించారు.

# హ్యామ్‌కు గ్రీన్‌సిగ్నల్

### క్యాబినెట్‌లో ఆమోదించిన మార్పులతో జీవో విడుదల



**హైదరాబాద్, మే 28**

రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్ (హ్యామ్) విధానంలో చేపట్టాలని నిర్ణయించిన రోడ్ల పనులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ పనులలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే 14.5 శాతం అధిక ధరలను (ఎక్సెస్) కాంట్రాక్టర్లు తమ టెండర్లలో కోట్ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ పనులకు సంబంధించి 5 కీలక సవరణలు చేయాలని నిర్ణయించారు. ఆ మార్పులతో తాజాగా జీవో ఎంఎ?స-21ని ప్రభుత్వం జారీ చేసింది. సవరణల్లో భాగంగా మొదట ఈ పనుల్లో ప్రతిపాదించిన పెట్రోలింగ్ వాహనాలు, అంబులెన్స్‌లను రద్దు చేసి, రాష్ట్రంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న 'డయల్-100' సేవలను హ్యామ్ ప్రాజెక్టుకు అనుసంధానం చేయాలని నిర్ణయించారు. రోడ్ల పనుల్లో భాగంగా కాంట్రాక్టర్లు చెల్లించే జీఎస్టీని వారికి వెంటనే రీయింబర్స్‌చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సర్కారు నిర్ణయించిన ధరల కంటే ఐదు శాతం మించకుండా మరోసారి టెండర్లను ఆహ్వానించనున్నారు. ఆ మేరకు వచ్చే టెండర్లను టెండర్ కమ్ ఎవాల్యుయేషన్ కమిటీ పరిశీలించి ఖరారు చేస్తుంది. టెండర్లు ఖరారైన కాంట్రాక్టర్లతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది. ఆర్ అండ్ బీలో రూ.13,006 కోట్లు, పంచాయతీరాజ్‌లో రూ.6 వేల కోట్లు కలిపి మొత్తం రూ.19 వేల కోట్లతో హ్యామ్ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. జూన్ రెండు, మూడో వారాల్లో ఈ పనులను మొదలుపెడతారు. పనుల ప్రారంభోత్సవాల సందర్భంగా ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క నియోజకవర్గాలైన నల్లగొండ, ములుగులో బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఈ సభలకు సీఎం రేవంత్‌రెడ్డి కూడా హాజరయ్యే అవకాశం ఉన్నట్టు సమాచారం.

# పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం

### రాష్ట్రాలకు ప్రధాని మోదీ సూచన



**న్యూఢిల్లీ, మే 28:**

అంతర్రాష్ట్ర జలవివాదాలను పరస్పర సహకారం, సకాలంలో అనుమతులు, సాంకేతిక పర్యవేక్షణ మొదలైనవాటి ద్వారా పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని మోదీ సూచించారు. కరువుపీడిత బుందేల్‌ఖండ్‌కు నీరిచ్చేందుకు చేపట్టిన మధ్యప్రదేశ్‌లోని కెన్-యూపీలోని బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టును ఆదర్శంగా తీసుకోవాలని గురువారం 'ఎక్స్'లో తెలిపారు. దీర్ఘకాలిక నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జలసంరక్షణ, భూగర్భ జలాల రీచార్జ్, సమర్థ నీటిపారుదల సౌకర్యాల కల్పనకు ఉన్న అవకాశాలను గుర్తించేందుకు రాష్ట్రాలను ప్రోత్సహిస్తున్నామన్నారు. బుధవారం ఆయ న ఆధ్వర్యంలో 51వ ప్రగతి సమావేశం జరిగింది. ఇందులో 9 రాష్ట్రాల పరిధిలో చేపట్టిన రూ.30 వేల కోట్ల విలువైన రైల్వే, విద్యుత్, రోడ్ల ప్రాజెక్టులపై సమీక్ష జరిపారు. ప్రాజెక్టుల అమలులో ఆలస్యం జరిగితే ఖర్చులు పెరగడమే గాక.. పౌరులకు సకాలంలో అత్యవసర సేవలు అందకుండా పోతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాలువల వ్యవస్థను సరికొత్తగా వినియోగించుకోవాలన్నారు. కాలువల వెంబడి, వాటిపైన సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయాలని.. హరిత ఇంధన ఉత్పత్తికి వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు.

# ప్రపంచానికే తలమానికంగా ఫ్యూచర్ సిటీ

### విశ్వనగరాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

### నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మే 28**

ప్రపంచానికే తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఫ్యూచర్ సిటీ పరిధిలో జరుగుతున్న నిర్మాణ పనులను గురువారం వారు పరిశీలించారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ(ఎఫ్‌సీడీఏ) కార్యాలయం, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుతో హైదరాబాద్‌తో విశ్వనగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎంతో చర్చించి త్వరలోనే ఎఫ్‌సీడీఏ కార్యాలయం ప్రారంభానికి తేదీని ఖరారు చేస్తామని చెప్పారు. ఇక్కడ చేసే ప్రతి పని, ప్రతి నిర్ణయం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం వేస్తున్న పునాదులు రాబోయే తరాలకు ఆధునిక తెలంగాణ నిర్మాణానికి నాంది పలుకుతాయని వివరించారు. భవిష్యత్తులో ప్రపంచ దృష్టిని ఆకర్షించే నగరంగా ఫ్యూచర్ సిటీ ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఇప్పటికే పోలీసు కమిషనరేట్ ప్రక్రియ పూర్తయిందని, అనేక ప్రభుత్వ కార్యాలయాలను కూడా ఇక్కడి నుంచే నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతంగా ముందుకు తీసుకుపోతున్నామని చెప్పారు. ఈ నగరం దేశానికే తలమానికంగా ఉంటుందన్నారు. ప్రాజెక్టు ద్వారా లక్షలాది



మంది యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాలు, రాష్ట్రాలు సైతం ఆలోచించని విధంగా తెలంగాణ అభివృద్ధికి ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. ప్రస్తుతం తాత్కాలిక క్యాంప్‌సలో కొనసాగుతున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శాశ్వత భవనానికి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.'ఫ్యూచర్ సిటీ నిర్మాణం విషయంలో సానుకూల దృక్పథంతో ప్రభుత్వం ముందుకెళ్తుంటే, కొంతమంది నెగిటివ్ ఆలోచనలతో పగటి కలలు కంటున్నారు. వారి కలలకు అర్థం చెప్పలేముగా' అని మాజీ మంత్రి హరీశ్‌రావును ఉద్దేశించి పొంగులేటి, శ్రీధర్‌బాబు పరోక్షంగా విమర్శలు చేశారు. 'వారు పగటి కలలు ఎన్ని కంటారో కననీయండి... వారి కలలు దీవెనలుగా భావిస్తుస్తాం' అని వ్యాఖ్యానించారు. ఫ్యూచర్‌సిటీ నిర్మాణంలో ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నామని తెలిపారు.

# ముఖ్యమంత్రి పదవికి సిద్దరామయ్య రాజీనామా

### గవర్నర్ కార్యదర్శికి లేఖ.. క్యాబినెట్ సభ్యులకు అల్పాహార విందు

### తదుపరి సీఎం డీకే అని ప్రకటన.. సహకరించాలంటూ సూచన



**బెంగళూరు, మే 28**

కర్ణాటక ప్రభుత్వ నాయకత్వ మార్పుపై ఉత్కంఠకు తెరపడింది. సీఎం పదవి చేపట్టడానికి డీకే శివకుమార్‌కు లైన్ క్లియర్ అయ్యింది. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి పదవికి సిద్దరామయ్య రాజీనామా చేశారు. మంత్రులతో కలిసి ఆయన గురువారం మధ్యాహ్నం లోక్ భవన్‌కు వెళ్లారు. గవర్నర్ థావర్ చంద్ గెహ్లోత్ అందుబాటులో లేని కారణంగా ఆయన ప్రత్యేక కార్యదర్శి ప్రభు శంకర్‌కు రాజీనామా లేఖ సమర్పించారు. అధిష్ఠానం పిలుపు మేరకు 26వ తేదీన ఢిల్లీ వెళ్లిన సీఎం సిద్దరామయ్య, అక్కడ జరిగిన చర్చల అనంతరం రాజీనామాకు సిద్ధపడ్డారు. రెండు రోజుల్లో రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన ఆదేశాలను పాటించారు. తర్వాత బెంగళూరుకు తిరిగి వచ్చిన సిద్దరామయ్య, మంత్రులను గురువారం ఉదయం బ్రేక్‌ఫ?స్టకు ఆహ్వానించారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, మంత్రులు అల్పాహార విందుకు హాజరయ్యారు. అధిష్ఠానం ఆదేశాల మేరకు మధ్యాహ్నం తర్వాత పదవికి రాజీనామా చేస్తున్నానని సిద్దరామయ్య సహచర క్యాబినెట్ సభ్యులకు చెబుతూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. అందరూ అధిష్ఠానం ఆదేశాలను పాటించాల్సిందేనన్నారు. మూడేళ్లపాటు తనకు సహకరించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాబోయే సీఎం డీకే శివకుమార్ అని అధిష్ఠానం తెలిపిందని, మంత్రులు, సీనియర్ నేత లు ఆయనకు సహకరించాలని సూచించారు. ఈ సమయంలో డీకే శివకుమార్ సిద్దరామయ్యకు పాదాభివందనం చేసి ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీకే కూడా భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం లోక్‌భవన్‌కు వెళ్లిన సీఎం సిద్దరామయ్య, తన రాజీనామా లేఖను సమర్పించారు. తర్వాత సీఎం హోదాలో చివరిసారిగా అధికారిక నివాసంలో మీడియాతో మాట్లాడారు. 'నా రాజకీయ జీవితం తె రిచిన పుస్తకం. 1983లో తొలిసారి ఎమ్మెల్యే అయ్యా ను. 50 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. నైతిక విలువలతో, నమ్మిన సిద్ధాంతాలతో పనిచేశాను. ఎన్నడూ రాజీపడలేదు. అధికారం, ఆదాయం కోసం వెంపర్లాడలేదు. ఆస్తులకోసం ఆత్రుత పడలేదు. రెండు సార్లు సీఎంగా అవకాశం ఇచ్చినందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ధన్యవాదాలు. రాజ్యాంగం ప్రకా రం నా రాజీనామాను గవర్నర్ ఆమోదిస్తారని భావిస్తున్నా' అని అన్నారు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ తనను జాతీయ రాజకీయాల్లోకి రావాలని ఆహ్వానించారని, రాజ్యసభ సీటు ఇస్తామన్నారని, కానీ తాను అంగీకరించలేదని చెప్పారు. ఢిల్లీ రాజకీయాలపట్ల తనకు ఆసక్తి లేదన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, స్వచ్ఛందంగా రాజీనామా చేశానని స్పష్టం చేశారు. రాజ్యాంగం ద్వారానే తనకు ఎన్నో పదవులు వచ్చాయన్నారు. మతతత్వ శక్తులపై పోరాటం చేస్తానని తెలిపిన ఆయన.. తుదిశ్వాస విడిచేవరకూ క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని వెల్లడించారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సిద్దరామయ్య, ఆ వెంటనే ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయల్దేరారు. రాహుల్ గాంధీని కలిసి, 'మీ ఆదేశాలను పాటించి పదవికి రాజీనామా చేశాను' అని వివరించేందుకు వెళ్లినట్లు సమాచారం. కాగా సీఎం సిద్దరామయ్య సాయంత్రం 5 గంటకు ఢిల్లీ బయల్దేరగా, రాత్రి 7.30 గంటలకు డీసీఎం డీకే శివకుమార్ కూడా ఢిల్లీకి వెళ్లారు. తదుపరి ప్రభుత్వంలో కొత్త మంత్రివర్గం ఏర్పాటు విధివిధానాలపై వీరివురూ అధిష్ఠానతో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# సుప్రీంకోర్టు జడ్జీలుగా అయిదుగురి పేర్ల సిఫార్సు

### వీరిలో నలుగురు సీజేలు, ఒక మహిళా న్యాయవాది



**న్యూఢిల్లీ, మే 28:**

సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియామకానికి అయిదుగురు పేర్లను సిఫార్సు చేస్తూ కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ఇందులో నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు కాగా, మరొకరు సుప్రీంకోర్టులోని సీనియర్ మహిళా న్యాయవాది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలో ఈ నెల 22, 27 తేదీల్లో భేటీ అయిన కొలీజియం న్యాయమూర్తుల నియామకంపై చర్చలు జరిపింది. పంజాబ్-హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శీల్ నాగు, బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ, జమ్మూ-కశ్మీర్- లద్దాఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుణ్ పల్లిలకు పదోన్నతి కల్పించాలని నిర్ణయించింది. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదిగా పనిచేస్తున్న వి.మోహనను కూడా న్యాయమూర్తిగా నియమించాలని సిఫార్సు చేసింది.

# ఉచిత ఆన్లైన్ విద్యను సద్వినియోగం చేసుకోండి

## లక్ష్యంతో చదివి రాణించండి యువతకు మాజీ ఎంపీ నామ పిలుపు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో "రాకేష్ రెడ్డి ఈ -క్లాసెస్ యాప్ "ను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ అందించాలనే లక్ష్యంతో చక్రవర్తి రూపొందించిన ఈ యాప్‌కు ఎనుగుల రాకేష్ రెడ్డి ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమన్నారు. నిపుణుల బోధనతో ఇంటి నుంచే మొబైల్ ద్వారా క్లాసులు వినే అవకాశం ఉందన్నారు. తక్కువ ఖర్చుతో పోటీ పరీక్షలకు సిద్ధమవ్వొచ్చని, యువత క్రమశిక్షణతో చదివి లక్ష్యాలు సాధించాలని సూచించారు. బిట్స్ పిలానీ యూనివర్సిటీ నుంచి విద్యాభ్యాసం పూర్తి చేసిన రాకేష్ రెడ్డి మంచి ఉద్యోగావకాశాలను వదులుకొని స్వగ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. ప్రతి ఒక్కరి వద్ద ఉన్న మొబైల్‌ను సద్వినియోగం చేసుకొని ఈ యాప్ ద్వారా ఉచిత ఆన్‌లైన్ విద్యను పొందాలని, పోటీ పరీక్షల్లో రాణించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, బొల్లం మల్లయ్య యాదవ్, ఆర్జెసి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్, నాయకులు పగడాల నాగరాజు, నాగండ్ల కోటేశ్వరరావు, లకావత్ గిరిబాబు, మోరంపొడి ప్రసాదరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, మాటేటి కిరణ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటికీ తెలుగుదేశం పార్టీకి తెలంగాణ పై ఈర్ష్య ఉంది

**దేశంలోని అన్ని పార్టీలను ఒప్పించి కేసీఆర్ తెలంగాణను సాధించారు**

**నైజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ దళ పోరాటం చేసిన గడ్డ**

**నక్సల్స్ ఉద్యమానికి చేయూతనిచ్చింది - బక్కని నరసింహులు వ్యాఖ్యల పట్ల జీవన్ రెడ్డి ఫైర్**

**జగిత్యాల మీడియా టుడే- మే 28..**
నిన్న జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో తెలంగాణ బిడ్డ అయి ఉండి కూడా బక్కని నరసింహులు డిక్షనరీలో ఎక్కడ తెలంగాణ పదం లేదు అనడం బాధాకరం...తెలుగుదేశం పార్టీ మొదటి నుండి తెలంగాణ వ్యతిరేకం..రాష్ట్ర ఏర్పడి దశాబ్ద కాలమైన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకుఇప్పటికీ అక్కసు ఉందనే విషయం మాటల్లో కనబడుతుంది.. మహానాడు వేదికగా మాట్లాడిన మాటల్ని ఎవరు ఖండించకపోవడం వలన తెలుగుదేశం పార్టీ అధికారికంగా మాట్లాడిన మాటలుగా భావించాల్సి ఉంటుంది..తెలంగాణ ప్రాంతం ఉద్యమాలకు పురిటిగడ్డ. నైజాం ప్రభుత్వనికి వ్యతిరేకంగా సాయుధ దళ పోరాటం చేసిన



గడ్డ తెలంగాణ..నక్సల్స్ ఉద్యమానికి చేయూత ఇచ్చింది తెలంగాణ ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన పదవులకు త్యాగం చేసి దేశంలోని అన్ని పార్టీలను ఒప్పించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ కు చెందుతుంది..బక్కని నరసింహులు వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ ఖండించని పక్షంలో ఆ పార్టీ ని చంద్రబాబు నాయుడుని పార్టీ అనుబంధ సభ్యులను త్వరలోనే తెలంగాణ ప్రాంతం వెలివేస్తుంది

# ఉపాధి కూలీలకు ప్రయాణ భారాన్ని తగ్గించాలి

## దూరాన్ని బట్టి వాహన సౌకర్యం కల్పించాలి. బూవీ డిమాండ్



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 28)**
ఉపాధి కూలీలకు పని ప్రదేశం నుండి దూరాన్ని తగ్గించాలని, దూరం పెరిగితే వాహన సౌకర్యం కల్పించాలని ఏజూఏ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు.గురువారం గద్వాల మండలం లోని వీరాపురం గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరాపురం గ్రామంలో గ్రామం నుండి 3 కిలోమీటర్ల దూరంలో కూలీలు పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీని వల్ల కూలీలు ఆకలి,దప్పికల తో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామం నుండి పని ప్రదేశాలకు కూలీలు వెళ్ళడానికి దూరం తగ్గించాలని లేదా వాహన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ,అధికార యంత్రాంగం కూలీలకు సకాలంలో కూలీ అందుతున్నాయని చెబుతున్నారని కానీ ఉపాధి కూలీలకు గత 4 వారాలుగా కూలీ డబ్బులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.ఉపాధి లేక కూలీలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కూలీలకు వారాల తరబడి కూలీలకు కూలి డబ్బులు పెండింగ్లో ఉంచితే ఏలా అని ప్రశ్నించారు.నిరుద్యోగిత, తీవ్ర ఆర్థిక మాంద్యం వంటి సమస్యలు ఎదుర్కొంటున్న నేటి విపత్కర పరిస్థితిలో ప్రజలకు స్థానికంగా ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకంపై పాలకుల నిర్లక్ష్యం తగదు అన్నారు.సాంకేతిక సమస్యలను పరిష్కరించకుండా విబిజి రాంజీకి చట్టబద్ధత కల్పించడం వల్ల ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ప్రజలను ఉపాధి కి దూరం చేసిందని విమర్శించారు.సాంకేతిక సమస్యలు లేవని అధికార యంత్రాంగం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఫోటో క్యాప్చర్ రాకపోవడం వల్ల ఇప్పటికీ కూలీలు పని ప్రదేశాల నుండి తిరిగి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఫోటో క్యాప్చర్ లో అనేక సమస్యలు వస్తున్నాయని దైవ దర్శనానికి వెళ్లి వచ్చిన తర్వాత,ముఖానికి షేవింగ్ చేసుకున్నా,గుండు చేసుకున్న తర్వాత ఫోటో క్యాప్చర్ తీసుకోవడం లేదన్నారు. కూలీలకు ూ=ూ ప్యాకెట్లు సక్రమంగా ఇవ్వడం లేదని,విశ్రాంతి తీసుకోవడానికి ఎటువంటి టెంట్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని తెలిపారు.అనంతరం వీరాపురం గ్రామ కన్వీనర్ గా నరసింహ,కో కన్వీనర్ గా రాజు,కమిటీ సభ్యులుగా గీతా, శ్రీనివాస్, సైదులు, బజారి,రమ్యకృష్ణ,నరసింహ, నాగరాజు,పరశురామ్ లను 10 మందితో కమిటి ఎన్నుకున్నారు. మేలచెరువు గ్రామంలో ఉపాధి పనులు బంద్ చేశారని,తక్షణమే ఉపాధి పనులు ప్రారంభించి కూలీలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

# సీనియర్ జర్నలిస్టు జూలూరు పుండరీచారి విశ్వకర్మ లెజెండరీ అవార్డుకు ఎంపిక

**అంబర్ పేట మే 27(మీడియా టుడే)**
సీనియర్ జర్నలిస్టు జూలూరు పుండరీ చారి విశ్వకర్మ లెజెండరీ అవార్డుకు ఎంపికయ్యారు. అంబర్ పేటలో నివాసముంటున్న జే. పుండరీ చారి 33 ఏళు ్లగా జర్నలిస్టుగా మరో వైపు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసామని విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ (వి కెసి) వ్యవస్థాపకుడు విశ్వనాధుల పుష్పగిరి, వికేసి దశాబ్ది ఉత్సవాల కమిటీ చైర్మన్ వై రమేష్ చారి తెలిపారు.ఈనెల 31న బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఐదు గంటలకు జరిగే వికేసి దశాబ్ది వేడుకల్లో ఈ అవార్డు ప్రధానం చేయనున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఈ అవార్డు ను అందుకుంటారని వారు తెలిపారు.ఈ సందర్భంగా జె.పుండరీ చారి మాట్లాడుతూ మా మాతృమూర్తి జూలూరు అనసూర్య జ్ఞాపకార్థం స్వగ్రామమైన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం



తడకమళ్ళ గ్రామంలో గత 25 ఏళ్లుగా సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.నాకు విద్య నేర్పిన తడకమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తనవంతు చేయూతను అందిస్తున్నానని ఆయన తెలిపారు తాను నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి విశ్వ కర్మ నాలెడ్జ్ సెంటర్ విశ్వకర్మ లెజెండరీ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయం అన్నారు ఈ అవార్డుతో నా బాధ్యతలు మరింత పెరిగాయని ఆయన స్పష్టం చేశారు అవార్డుకు ఎంపిక చేసినందుకు వికేసి నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రత్యేక ప్రార్థనల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 28**
బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మెదక్ పట్టణంలో నవాబ్ పేట్ ఈద్గా వద్ద ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ మత సామరస్యానికి ప్రతీక అని, ఏ పండుగ జరుపుకున్న కులమత బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవడం మంచి పరిణామం అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్ మరియు మెదక్ డిఎస్పి, పోలీస్ సిబ్బంది పాల్గొని తగు జాగ్రత్తలు తీసుకున్నారు.



# ప్రెస్‌మీట్ బహిష్కరించిన జర్నలిస్టులు

## జర్నలిస్టులపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలకు నిరసన



**ములుగు జిల్లా ఏటూరునాగారం మే 28( మీడియా టుడే)**
జర్నలిస్టులపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని జర్నలిస్టులు ప్రెస్‌మీట్ ను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులపై వార్తలు రాసిన జర్నలిస్టుల ఇళ్లను ముట్టడిస్తాం, వారిపై దాడులు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఏటూరునాగారం జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నేడు జరగనున్న మంత్రి సీతక్క ప్రెస్‌మీట్‌ను బహిష్కరించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టి, జర్నలిస్టుల స్వేచ్ఛను హరించే విధంగా బెదిరింపులు చేయడం తగదని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛకు గౌరవం ఇవ్వాలని, జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

**పేద ప్రజల సంక్షేమానికి ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయం**

**- ఎమ్మెల్యే జారె**

**అశ్వారావుపేట ప్రతినిది మధు,మే 28 (మీడియా టుడే):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఘనంగా నిర్వహించారు. దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు.రాజకీయాల్లోనే కాకుండా సినీరంగంలో కూడా విశిష్ట సేవలు అందించారని, పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజానాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.నేటితరం యువత ఎన్టీఆర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



# ములుగు ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి

**ములుగు మున్సిపాలిటీ ములుగు మే28 (మీడియా టుడే)**



బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగను పురస్కరించుకొని ములుగు మున్సిపల్ ప్రథమ చైర్‌పర్సన్ శ్రీమతి చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి గారు ములుగు పట్టణంలోని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ అనేది త్యాగం, నిష్కల్మషమైన ప్రేమ, సోదరభావం మరియు మానవత్వానికి ప్రతీక అని కొనియాడారు. సమాజంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ, అన్ని వర్గాల ప్రజలు ఒకరినొకరు గౌరవించుకుంటూ ఐక్యతతో కలిసి జీవించడం నేటి సమాజానికి ఎంతో అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు.మన ములుగు ప్టణంలో ఎల్లప్పుడూ ఇటువంటి సామరస్యపూర్వక వాతావరణం, గంగా-జమునా తెహజీబ్ సంస్కృతి కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ పండుగ పవిత్రత ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి ముస్లిం కుటుంబంలో ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు నెలకొనాలని కోరుకుంటూ ప్రజలందరూ ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని శ్రీమతి చంద్రకళ ఆకాంక్షించారు.

# ఘనంగా తెదేపా వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

**తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్**

**మిర్యాలగూడ, మే 28 (మీడియా టుడే):**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసర్వభౌమ నటరత్న డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతి మహానాడు సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నివాళులు అర్పించి, స్థానిక బస్టాండ్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం కు పార్టీ నాయకులు పూలమాలలు వేసారు. ఈ సందర్భంగా పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తర్వాతే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చిందనీ, మహిళ లకు ఆస్థి లో సమాన హక్కు వచ్చిందనీ,పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు తో రాజకీయ చైతన్యం వచ్చిందాన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు నసీరోద్దీన్ బాబా, టిఎన్టియుసి నాయకులు ఉప్పలపాటి గోపాలకృష్ణ, ఏచూరి అనంతరాములు, సాంకేతిక విభాగం నాయకులు రావిరాల నాగేందర్, పొట్ల శంకర్రావు, అనుముల సైదులు, సీనియర్ నాయకులు కస్తూరి సత్యనారాయణ, దాసోజు శ్రీకాంత చారి, రైతు సంఘము నాయకులు బొంగరాల మట్టయ్య, తెలుగు యువత ఇండ్ల గణేష్, టిఎన్టియుసి కనకయ్య పాల్గొని నివాళులు అర్పించారు.

మీడియా టుడే

శుక్రవారం, మే 29, 2026

# వ్యవసాయ మార్కెట్ అగ్రికల్చరల్ సూపర్వైజర్ గా డాలీ స్వీటీ కి కారుణ్య నియామకం

**శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేత**



మిర్యాలగూడ, మే 28 (మీడియా టుడే): మిర్యాలగూడ పట్టణానికి చెందిన దివంగత ప్రతాప్ కుమార్తె డాలీ స్వీటీ కి కారుణ్య నియామకంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మిర్యాల గూడలో అగ్రికల్చరల్ మార్కెట్ సూపర్వైజర్ గా నియామకం కల్పించారు. ఆమెకు నియామక ఉత్తర్వులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యోగి మరణించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ముఖ్యమంత్రి ప్రత్యేక ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, ఎంతో తక్కువ సమయంలోనే డాలీ స్వీటీ కి నియామకం కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుని సహకరించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సురేంద్రమోహన్ కి, డైరెక్టర్ లక్ష్మీ భాయ్ కి, అదనపు డైరెక్టర్ లక్ష్మణుడు కి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కారుణ్య నియామకపు ఉత్తర్వులకు కృషి చేసిన తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం, హైదరాబాద్ అధ్యక్షులు చిలక నర్సింహ్మారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఉద్యోగుల సంఘం కార్యదర్శి ముక్రం, నల్గొండ జిల్లా యూనిట్ అధ్యక్షులు మధు, కార్యదర్శి ఉమామహేశ్, సిబ్బంది, సంఘ ప్రతినిధులు స్థానిక నాయకులు మేడ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొని డాలీ స్వీటీ కి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలు అందరికీ ఆదర్శం

**ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి**



మిర్యాలగూడ, మే 28 (మీడియా టుడే) తెలుగుజాతి కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగురవేసిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా గురువారం మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, తెలుగు ప్రజల గుండెల్లో ఆయన ఎప్పటికీ జీవించే ఉంటారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ ఆయన సృష్టించిన నూతన ఒరవడి చిరస్మరణీయమని అన్నారు. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాల వంటి చారిత్రాత్మక పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమ పాలనకు ఆయనే నిజమైన నిర్వచనం ఇచ్చారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరవరానివని కొనియాడారు. ఎన్టీఆర్ కేవలం ఒక పార్టీకి పరిమితమైన నాయకుడు కాదు, ఆయన యావత్ తెలుగు జాతి ఆస్తి. రాజకీయాలు వేరైనా, తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన ప్రజా నాయకుడిగా ఆయన ఆశయాలను, స్ఫూర్తిని గౌరవించడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఎన్టీఆర్ అభిమాన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నివాళులర్పించారు.

# ఘనంగా బక్రీద్ ప్రార్థనలు



మెదక్ పట్టణంలోని నవాబుపేట ఈద్గా వద్ద బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భారీ సంఖ్యలో ముస్లింలు ఈద్గా ప్రాంగణానికి తరలివచ్చి భక్తిశ్రద్ధలతో నమాజ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు శాంతి, సామరస్యం, సోదరభావం, దేశ ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక దువాలు చేశారు. బక్రీద్ పండుగ త్యాగానికి, మానవత్వానికి ప్రతీక అని పేర్కొంటూ సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం పెంపొందాలని సందేశం ఇచ్చారు.

**ప్రార్థనల అనంతరం బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు ముస్లిం సోదరులు**

ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు, యువకులు, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఈద్గా ప్రాంగణం సందడిగా మారింది. భక్తుల రద్దీ దృష్ట్యా స్థానిక అధికారులు, పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుని ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు

# నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి అంతర్జాతీయ రూపురేఖలు

**మంత్రి పొంగులేటి ఆదేశాలతో రూపుదిద్దుకుంటున్న సమగ్ర మాస్టర్ ప్లాన్**

**చారిత్రక క్షేత్రంలో పురావస్తు శాఖ ఉన్నత స్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన**



నేలకొండపల్లి మే 27 మీడియా టుడే దక్షిణభారతదేశంలోకే ల్ల అతిపెద్దదైన నేలకొండపల్లి బౌద్ధమహాస్తూపాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ క్షేత్రం అభివృద్ధి కోసం రూ. 2.50 కోట్ల నిధులు మంజూరైన సంగతి తెలిసిందే. ఈ నిధులతో పాటు ఈ చారిత్రక క్షేత్రానికి అంతర్జాతీయ స్థాయి హంగులు అద్దేందుకు ఇంకా ఎంత వ్యయం అవుతుంది, ఎలాంటి పనులు చేపట్టాలనే అంశాలపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధంచేయాలని మంత్రిఆదేశించిన నేపథ్యంలో గురువారం వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం ఇక్కడ క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది. డి.పి.ఆర్ రూపకల్పన కోసం ఉన్నత స్థాయి బృందంతెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాటి, బుద్ధవనం ప్రాజెక్ట్ మెంటార్ సి.ఆంజనేయ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతాధికారులు, పురావస్తు నిపుణుల బృందం నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని విస్తృతంగా పరిశీలించింది. మంజూరైన రూ. 2.50 కోట్ల నిధుల వినియోగంతో పాటు, భవిష్యత్ నిధుల అంచనాలు, ల్యాండ్ స్కేపింగ్, పర్యాటక హంగుల రూపకల్పనపై నిపుణుల బృందం క్షేత్రస్థాయిలోనే సుదీర్ఘంగా సమీక్షించింది .ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ సర్వేమాస్టర్ ప్లాన్‌లో భాగంగా, కేవలం ఉపరితల తవ్వకాలకే పరిమితం కాకుండా ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ జియోఫిజికల్ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. దీనిద్వారా భూగర్భంలో దాగివున్న చారిత్రక అవశేషాలను శాస్త్రీయంగా వెలికితీసి రక్షించనున్నారు. అలాగే, పర్యాటక వసతుల విస్తరణ కోసం సుమారు నాలుగు ఎకరాల భూమిని సేకరించాలని తీర్మానించారు. ఆధునిక పర్యాటక వసతులుఇక్కడ పర్యాటకుల కోసం చరిత్రను ప్రతిబింబించే త్రీడీ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, ఆడియో-విజువల్ గ్యాలరీలు, ఓపెన్ ఎయిర్ అంఫీ థియేటర్, అంతర్జాతీయ స్థాయి వాకింగ్ మార్గాలు, లైటింగ్ వంటి మౌలిక వసతులను ఈ నివేదికలో చేర్చనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు, పూర్తి వ్యయ అంచనాలతో కూడిన ఈ 'సమగ్ర నివేదిక' ను రాబోయే రెండు నెలల్లోప్రభుత్వానికిసమర్పిస్తామని పురావస్తు శాఖ శాఖ డైరెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. కొడాలి గోవిందరావు. నేలకొండపల్లి మాజీ ఎంపీటీసీ నెంబర్ బొడ్డు బొందయ్య. మామిడి ఎంకన్న. నేలకొండపల్లి సొసైటీ డైరెక్టర్ మైస శంకర్. కుక్కల హనుమంతరావు. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపుతోంది

**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి - వెల్దుర్తిలో రైతులతో కలిసి ఎమ్మెల్యే భారీ ధర్నా.. పోలీసుల మోహరింపు**

మెదక్ జిల్లా మీడియా టుడే మే 28

మెదక్ జిల్లా, వెల్దుర్తి: రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి తీవ్రంగా ఆరోపించారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలో రైతులతో కలిసి ఆమె భారీ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. 45 రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదు. ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి వచ్చే మంత్రులు, రైతుల కష్టాలుతెలుసుకోవడానికి ఎందుకు రావడం లేదు?" అని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతులు ఎరువులు, విత్తనాల కోసం, పండించిన పంట అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి కష్టం ఉండేది కాదు. సకాలంలో ఎరువులు, విత్తనాలు అందేవి, పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసేది" అని ఆమె గుర్తుచేశారు. ఇప్పటికైనా అధికారులు, కాంగ్రెస్ నాయకులు స్పందించి రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సంఘటన స్థలానికి తూప్రాన్ సీఐ వెంకట్ రాజా గౌడ్, వెల్దుర్తి ఎస్ఐ రాజు, పోలీస్



సిబ్బంది, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు, ఎం. జలాల్‌పూర్ సర్పంచ్ రంగి కృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీటీసీ జగ్గ అశోక్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, వార్డు సభ్యులు శాకారం శ్రీనివాస్, కుంటోళ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక రేడియేషన్ సాంకేతికతతో ఒకేసారి రెండు వేర్వేరు క్యాన్సర్లకు విజయవంతమైన చికిత్స చేసిన మలక్ పేట్ యశోదా హాస్పిటల్స్ వైద్యబృందం




మిర్యాలగూడ, మే 28 (మీడియా టుడే): పట్టణంలో మలక్ పేట్ యశోదా హాస్పిటల్స్ వైద్యబృందం మీడియా సమావేశం నిర్వహించారు. మలక్‌పేట్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా నివాలికా రాజమోని, సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, డా ఎల్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక రేడియేషన్ సాంకేతికతతో ఒకేసారి రెండు వేర్వేరు క్యాన్సర్లకు విజయవంతమైన చికిత్స అందజేసి రోగికి రెండేళ్లనుండి కేన్సర్ వ్యాధినుండి పూర్తి విముక్తి కలిగించమన్నారు. అత్యంత విశేషమైన వైద్య విజయంగా, యశోద హాస్పిటల్స్ మలక్‌పేట్ వైద్యులు ఒకే సమయంలో రెండు వేర్వేరు ప్రాథమిక క్యాన్సర్లు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడిన 64 ఏళ్ల మహిళకు అత్యాధునిక ప్రెసిషన్ రేడియేషన్ థెరపీ, మల్టీడిసిప్లినరీ క్యాన్సర్ కేర్ ద్వారా విజయవంతంగా చికిత్స అందించారు. చికిత్స పూర్తై రెండేళ్లు గడిచిన తరువాత నిర్వహించిన తాజా పిఈటిసిటి స్కాన్‌లో ఎటువంటి క్యాన్సర్ ఆనవాళ్లు కనిపించకపోవడంతో రోగి పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు వెల్లడించారు. రెండో క్యాన్సర్ గుర్తింపు క్యాన్సర్ స్టేజింగ్ కోసం యశోద హాస్పిటల్స్‌లో నిర్వహించిన స్కాన్‌లో ఊహించని విధంగా ఎడమ ఊపిరితిత్తి దిగువ భాగంలో మరో అనుమానాస్పద గడ్డతో పాటు లింఫ్ నోడ్ ఇన్వాల్వ్‌మెంట్ కూడా బయటపడింది. ఈ కేసును వైద్యులు గర్భాశయ ముఖద్వార, ఊపిరితిత్తులలో ఒకేసారి ఏర్పడిన అత్యంత అరుదైన సింక్రోనస్ డ్యూయల్ ప్రైమరీ క్యాన్సర్స్ కేసుగా గుర్తించారు. అత్యాధునిక మల్టీడిసిప్లినరీ చికిత్స సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్డా నివాలికా రాజమోని, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డా ఎల్ రోహిత్ రెడ్డి, పర్యవేక్షణలో రోగికి రెండు క్యాన్సర్లకు ఒకేసారి సమగ్ర మల్టీ మోడాలిటీ చికిత్స అందించి రేడియేషన్‌తో పాటు సమాంతరంగా కీమోథెరపీ అందించాము అన్నారు. ఆధునిక లక్ష్యిత చికిత్సలు, అత్యాధునిక ఆంకాలజీ సేవల సమ్మిళిత ఫలితమే ఈ విజయవంతమైన రికవరీ అని తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యం డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, వాసుకిరణ్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి క్లిష్టమైన డ్యూయల్ క్యాన్సర్ కేసులో రెండేళ్లపాటు వ్యాధి రహిత ఫలితాన్ని సాధించడం యశోద హాస్పిటల్స్ అత్యాధునిక సాంకేతికతతో, అనుభవజ్ఞులైన ఆంకాలజీ బృందాలతో రోగి కేంద్రిత వైద్య సేవలను అందిస్తున్నదానికి నిదర్శనం అని పేర్కొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**పండుగలను సుఖ:సంతోషాల నడుమ, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి..**

**అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.**

**సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులను నమ్మవద్దు -- షేర్ చేయవద్దు.**

**బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఈద్గాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఐపిఎస్.**



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, మే 28. బక్రీద్ పండుగను పురస్కరించుకొని, జిల్లా వ్యాప్తంగా అన్ని ఈద్గాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణాలలో హాస్టల్ గడ్డ, నాలసాబ్ గడ్డ, ఇంద్రాకాలనీ, కల్వకుంటా ఈద్గాలను సందర్శించిన జిల్లా ఎస్పీ అక్కడి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగా శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలను సుఖ:సంతోషాల నడుమ, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందని ఎస్పీ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739కు సమాచారం అందించాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

మీడియా టుడే
శుక్రవారం, మే 29, 2026

# మెదక్ జిల్లాలోని మరుగున పడిన చారిత్రక కట్టడాల గురించి ప్రత్యేక కథనం

## అందరికీ తెలిసిన మెదక్ ఖిల్లా ఏడుపాయల మెదక్ చర్చి పోచారం కాకుండా ఇంకా ఏమున్నాయో తెలుసుకుందాం




**మెదక్ జిల్లా మీడియా టుడే మే 28**

వేల్పుగొండ తుబురేశ్వర స్వామి ఆలయంకల్యాణి చాళుక్యుల కాలంలో నిర్మించబడి కాకతీయుల కాలంలో పునర్నిర్మించిన వెయ్యేళ్ల నాటి అద్భుతాల శిల్పకళా వైభవం ఈ ఆలయం.నల్లరాతి మీద చెక్కిన అద్భుత శిల్పాలు కర్ణాటక హంపి హళేబీడు వరంగల్ రామప్ప వేయి స్తంభాల గుడిని పోలీ ఉండడం విశేషం.మెదక్ =ఖా బిల్డింగ్ వందేళ్ల క్రితం అనగా 1926 లో నిజాం ప్రభుత్వం కట్టించిన కట్టడం.అద్భుతమైన ఆర్చీలు పెద్ద పెద్ద డిజైన్ కిటికీలు లోపల టేకు చెక్కతో చేసిన ఫర్నీచర్.బ్రిటీష్ శైలి లో కట్టించిన ప్రభుత్వ భవనం ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉండడం విశేషం కొంటూరు మసీద్కుతుబ్షాహి కాలంలో హజ్రత్ మౌలానా అలీ సాహెబ్ కట్టించిన పురాతన మసీద్.కొంటూరు చెరువు ఒడ్డున ప్రశాంతమైన వాతావరణంలో కేవలం రాతి డంగు సున్నంతో నిర్మించిన ఈ మసీదు రెండు పెద్ద మినార్లు 4 చిన్న మినార్లతో చూడదానికి ఎంతో అందంగా ఉంటుంది.చందంపేట మెట్ల బావి 18 వ శతాబ్దంలో మెదక్ ప్రాంతాన్ని పరిపాలించిన రాణి శంకరమ్మ కుటుంబీకురాలు చందమ్మ పేరు మీద నిర్మించిన ఊరు.ఊర్లో అద్భుతమైన రాతి కోట మరియు అప్పటి పాలకుల కోసం కట్టించింకున్న మెట్ల బావి ప్రత్యేకమైనది.మెదక్ జిల్లాలోని అతి పెద్ద రాతి మెట్ల బావి చందంపేటలో ఉండడం విశేషం.తిపన్నగుల్ల శిథిలాయలం మొదటి తరం కాకతీయులు శైలి శివాలయాలం.తిప్పడు అనే కాకతీయ సైనికాధికారి నిర్మించిన ఆలయం కానీ కొన్ని అనివార్య కారణాల వలన ప్రతిష్ఠాపన జరగలేదు.కానీ ఇక్కడున్న అద్భుతమైన శిల్ప కళ రామప్ప ను పోలి వుండడం విశేషం రాతి స్తంభాలు ద్వార బందాలు భారీ నందులు మన మెదక్ జిల్లా అద్భుతమైన వారసత్వ సంపదకు సాక్ష్యం శిఖార్ ఘర్ నిజాం రాజు పోచారం అడవిలో జంతువులను వేయడానికి వచ్చేవాడు అప్పుడు అతని కోసం కట్టిన రాజ భవనం.1918 లో కట్టిన రాతి కట్టడం నేటికి చెక్కుచెదరకుండా ఉండడం విశేషం వెంకట్రావుపేట అప్పాజీపల్లి వెల్మకన్నె అల్లాదుర్గం శంకరంపేట పాపన్నపేట గ్రామాల్లోని కోటలు ఎన్నో గ్రామాల్లోని బురుజులు వందేళ్లు నిండిన ప్రాజెక్టులు ఘనపూర్ ఆనకట్ట పోచారం రిజర్వాయర్ బరాకమాన్ రాయిన్పల్లి ప్రాజెక్ట్ మాదూరు శిల్పాలు రుఖ్మ పూర్ శిథిలయం ఆది మానవుల రాతిచిత్రాలు ఏడుపాయల మంబోజిపల్లి బస్వాపూర్ హస్తాలపూర్ లాంటివి చూడవలసిన చారిత్రక ప్రాంతాలు.మన మెతుకుసీమ మెదక్ జిల్లాలో ఎన్నో ఘనమైన చారిత్రక వారసత్వ సంపద దాగి ఉంది.ఇలాంటి అద్భుతమైన చరిత్రను తర్వాతి తరాలకు అందించడం మన భాద్యత మరియు మెదక్ టూరిజం పరంగా అభివృద్ధి చెందడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి.హైదరాబాద్ కు అందుబాటులో ఉండడం ఏడుపాయల చర్చి ఖిల్లా పోచారం తో పాటు ఎన్నో చారిత్రక ప్రాంతాలు ఉండడం మెదక్ కు కలిసివచ్చే అంశాలు.

# దొంగ ఓట్ల నిర్మూలనకు బీజేపీ అప్రమత్తం

**- అక్రమ ఓటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పిలుపు**

**రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర సవరణ సమావేశం**

**- ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితాపై నిశిత పరిశీలన చేయాలని సూచన**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమ సమావేశం రామంతాపూర్‌లో జరిగింది. ఈ సమావేశానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో దొంగ ఓట్లు, నకిలీ నమోదు, మరణించిన వ్యక్తుల పేర్లు, ఇతర ప్రాంతాలకు మారిన వారి ఓటర్ల వివరాలు కొనసాగడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి అక్రమ ఓట్ల నిర్మూలన కోసం పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సంఘం చేపట్టే ఇంటింటి సర్వేలో బూత్ లెవల్ ఏజెంట్లు సమన్వయంతో పాల్గొని ప్రతి ఓటరును ధృవీకరించాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో కొత్త ఓటర్ల నమోదు, సవరణలు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను సకాలంలో డిజిటలైజ్ చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో అక్రమ చేర్పులు కనిపిస్తే వెంటనే అభ్యంతరాలు నమోదు చేసి ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.ముఖ్యంగా సరైన ధృవీకరణ పత్రాలు లేకుండా ఓటర్ల జాబితాలో చేరిన అనుమానాస్పద ఓటర్లను గుర్తించి చట్టబద్ధ చర్యలకు సహకరించాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగాలంటే ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, సంఘ్ నాయకుడు చెన్నం రాజు, పోతగాని గోపాల్ గౌడ్, గోరిగే కృష్ణ, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలోసరస్వతి అంత్య పుష్కరాలలో పేరిణి నృత్యం ఎంతో వైభవో పేతం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/కాళేశ్వరం మీడియా టుడే మే28**
కాళేశ్వరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న పవిత్ర సరస్వతి అంత్య పుష్కరాలు సందర్భంగా దేవాదాయ శాఖ సహకారంతో పరంపర ఫౌండేషన్ నిర్వహిస్తున్న "గుడి సంబరాలు" సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.ఈ సందర్భంగా నటరాజ కళాకృష్ణ నృత్య జ్యోతి అకాడమీ వ్యవస్థాపకులు, ప్రముఖ నాట్యాచార్యులు గురుశ్రీ గజ్జెల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో కళాకారుల బృందం అద్భుతమైన పేరిణి నృత్య ప్రదర్శనను అందించారు. తెలంగాణ వైభవానికి ప్రతీకగా నిలిచే పేరిణి శివతాండవ నృత్యాన్ని ఉత్సాహభరితంగా ప్రదర్శిస్తూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు .కార్యక్రమంలో భాగంగా పురుష కళాకారులు మేళాప్రాప్తి, తహన విన్యాసాలు, శివ పంచభూత శబ్దాలు ప్రదర్శించి పేరిణి నృత్యంలోని వీరరసాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహిళా కళాకారులు స్వాగత నృత్యం, గణపతి గద్య, దేవి కైవార నర్తనం, భవాని కౌతం వంటి అంశాలను భావప్రధానంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.చివరగా "సత్యం శివం సుందరం" అనే అంశాన్ని స్త్రీ, పురుష కళాకారులు జుగల్‌బందీ రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. లయ, తాళం, హావభావాలు, సమన్వయంతో సాగిన ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పేరిణి నృత్య ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులు ఇమంది వెంకట పైడరావు, తొడసం గురుదేవ్, రేగుల చందు, తోడెంగా సంతోష్, మర్కల లోహిత్, ఆరే నరేష్, మూగు సాయి కపిల్, అన్నెల దేవి రాజేష్, పల్నాటి శ్రీజ, బండారి వైష్ణవి, బండారి తేజస్విని, రామచరణి, గడ్డం విద్యశ్రీ, జక్కోజు సుఘందిని, పిడిషోజు సమీక్ష, జెట్టి రిత్విక పాల్గొన్నారు.సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ సంప్రదాయ కళారూపాల వైభవాన్ని ప్రతిబింబిస్తూ కాళేశ్వరాన్నిఆధ్యాత్మిక-సాంస్కృతిక కేంద్రంగా నిలుపుతున్నాయి.

# తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు

**వర్షానికి తడిసిన 10 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లుకు తరలింపు**

**అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 28**
తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని అధికార యంత్రాంగం భరోసా ఇస్తుంది. అకాల వర్షాలకు తడిసిన వెంటనే ధాన్యం రైస్ మిల్లుకు తరలించి రైతాంగానికి భరోసా ఇచ్చింది. జిల్లాలో అకాల వర్షం కురిసి ముస్తాబాద్ మండలం పోతుగల్ లోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనతో ఐకేపీ, పౌర సరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రానికి చేరుకొని దాదాపు 10 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని వెంటనే నామాపూర్ గ్రామంలోని బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ కు తరలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసి భరోసా కల్పించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా సూచనలు చేస్తున్నామని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 28**



ముస్లిం సోదరులకు త్యాగనిరతి, దైవభక్తికి ప్రతీక బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) గురువారం బక్రీద్ పండుగ పురస్కరించుకుని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ముస్లిం సోదరీ సోదరీమణులకు. ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని అన్నారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతిమానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు..తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. . అల్లా ఆశీస్సులతో ప్రజలు, రైతులకు, సకాలంలో వర్షాలు కురిసి, సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరారు.

## భక్త రామదాసు సొసైటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**నేలకొండపల్లి మే 27**
**మీడియా టుడే**
నేలకొండపల్లి పట్టణ కేంద్రంలో స్థానిక భక్త రామదాసు సర్వీస్ సొసైటీ వారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచ్ కార్యాలయం వద్ద గురువారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తురామదాసు సొసైటీ అధ్యక్షుడు పచ్చ తిరుపతయ్య మాట్లాడుతూ. ఈ సంవత్సరం వేసవికాలం లో ఎండలు విపరీతంగా వస్తున్నాయని. వివిధ గ్రామాల నుంచి వివిధ పనుల కోసం పట్టణానికి వచ్చే వారికి దాహార్తిని తీర్చేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో తెల్ల గొర్ల లింగస్వామి. దేవి నాగమణి దంపతుల చిన్న కుమార్తె తెల్లగొర్ల సౌమ్య పుట్టినరోజు సందర్భంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఏటుకూరి వెంకటరామారావు.దండ రవీంద్రబాబు. తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక అన్న "నందమూరి తారక రామారావు" జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 28**
గురువారం రోజు మహానాడు 28 మే 2026 రెండవ రోజు విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక అన్న నందమూరి తారక రామారావు జయంతి వేడుకల ఉత్సవాలను ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దామెర సత్యం , పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు అన్నాడి నరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా అన్నగారి చిత్రపటానికి పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి స్వీట్లు మరియు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం దామెర సత్యం మాట్లాడుతూ. ..తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకే ఎన్ టి ఆర్ , స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు దేశంలోనే బలమైన సంస్థాగత నిర్మాణం కలిగిన పార్టీ గా నిలిచింది అన్నారు. పార్టీ కేవలం భావోద్వేగానికే పరిమితం కాకుండా పేద ప్రజలకు 2 రూ పాయలకు కిలో బియ్యం,పేదలకు ఇళ్లు , సగం ధరకే జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సగం వాటా, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మాండలిక వ్యవస్థ ఏర్పాటు తో పాటు అనేకమైన సంక్షేమ , అభివృద్ధి పథకాలను రూపొందించి అమలు పరిచిన ఘనత అన్న నందమూరి తారక రామారావు గారికే దక్కింది అన్నారు. "సమాజమే దేవాలయం ప్రజలే దేవుల్లు" అనే నినాదంతో సామాన్యుల గుండెల్లో నిలిచారు అన్న ఎన్ టి ఆర్ . తెలుగు ప్రజల ఆస్తిగా, తెలుగు ప్రజల గౌరవ ప్రతీక గా ఆయన మన తెలుగు ప్రజలకు స్ఫూర్తి దాయకం అన్నారు.నేడు రాష్ట్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ హాస్టల్ లను పరిచయం చేసి మండలానికి జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల,రోడ్లు, వాటర్ ట్యాంక్ లు, అంగన్వాడీ భవనాలు లాంటి అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది.అలాగే అనంతరం విజనరీ లీడర్, ప్రియతమ నాయకుడు "నారా చంద్రబాబు నాయుడు" రాష్ట్రాన్ని అభివృద్ధి పదం లో నడిపిస్తూ, నారా లోకేష్ టెక్నాలజీ రంగాన్ని పటిష్ట పరచడం,తెలుగు జాతి గుండెల్లో ఎప్పటికీ చెరిగిపోనీ ముద్ర వేశారని అన్నారు తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం ప్రతి నాయకుడు , కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన సేవలను , సంక్షేమ పథకాలను, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతం పైన అందరూ కూడా బలంగా కృషి చేయాలని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో మన లోకేష్ బాబు గారి వినూత్న ఆలోచనలతో పార్టీ మరింత ముందుకు తీసుక వెళ్లాలని , సూర్య చంద్రులు ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ ఉంటుందని ఆయన అన్నారుఈ కార్యక్రమం లో దామెర సత్యం తో పాటు పార్లమెంటు ఉపాధ్యక్షుడు అన్నాడి నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎర్రోజు కిషన్ , మండల పార్టీ కన్వీనర్ గజభీమ్కర్ ఎల్లోజి , సీనియర్ నాయకులు కేతిరెడ్డి మల్లారెడ్డి, దొమ్మాటి లక్ష్మణ్ గౌడ్ , ఏమ్.డి.ఇస్మైల్, జి.వెంకటయ్య , మిద్దె మైసయ్య, దుర్శెట్టి బాలయ్య తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు

# ఎన్టీఆర్ జననమే ఒక చరిత్ర : మాజీ ఎంపీ నామ

**-సినీ, రాజకీయ రంగాల్లో చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడు ఎన్టీఆ**

**మాజీ ఎంపీ నామ -ఎన్టీఆర్ కు కేంద్రం భారతరత్న ప్రకటించాలి: మాజీ ఎంపీ నామ**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఎన్టీఆర్ జననమే ఒక చరిత్ర అని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గురువారం నాడు ఖమ్మం నగరం లోని లకారం ట్యాంక్ బండ్ నందు ఉన్న 54 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళ్లు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాల్లో చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని ఆయన సేవలను స్మరించుకుంటున్నట్లు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ వ్యక్తిత్వం, సినీ మరియు రాజకీయ రంగాల్లో ఆయన సాధించిన ఘనతలు భావితరాలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తున్నాయని నామ తెలిపారు. తెలుగు చలనచిత్ర రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలు, రాష్ట్ర ప్రజల కోసం చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజకీయ నాయకుడిగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూనే విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఎన్టీఆర్ తన హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. పటేల్--పట్వారీ వ్యవస్థ రద్దు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, రూ.2 కిలో బియ్యం, జనతా వస్త్రాల పంపిణీ, పేదలకు గృహ నిర్మాణాలు వంటి కార్యక్రమాలు సామాజిక న్యాయానికి నిదర్శనంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ పథకాలు పేదలకు ఆర్థికంగా, సామాజికంగా ఎంతో భరోసా కల్పించాయన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించడం తెలుగు ప్రజల చిరకాల కోరిక అని నామ పేర్కొన్నారు. ఆయన దేశానికి, తెలుగు జాతికి చేసిన సేవలను గుర్తించి భారతరత్న పురస్కారం ప్రకటించాలని తాను 17వ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు కోసం ఆనాడు పార్లమెంటరీ పార్టీ నేతగా ఉండి 15వ లోక్‌సభలో తాను చేసిన పోరాటం అలాగే ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల సహకారం, అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో పాటు నాటి లోక్‌సభ స్పీకర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి పార్లమెంట్ ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు జరిగిందన్నారు. ఎన్టీఆర్ మరణించిన 17 సంవత్సరాల తర్వాత 2013 తాను తాను ఎంపీ గా ఉన్న సమయంలో ఆ విగ్రహం ఏర్పాటులో భాగస్వామ్యం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా ఖమ్మంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 54 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతకు ఇది నిజమైన నివాళిగా నిలిచిందని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు కార్యక్రమాల్లో కూడా తాను భాగస్వామ్యం అయినట్లు తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఆయా ప్రాంతాల్లో విగ్రహాల ఏర్పాటుకు కృషి చేసినట్లు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కేసీఆర్ కూడా తన హయాంలో ఎన్టీఆర్ లా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, బొల్లం మల్లయ్య యాదవ్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బచ్చు విజయ్ కుమార్, ఆర్జేసీ కృష్ణ తో పాటు పలు మండలాల నుండి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసిన ఘనత ఎన్టీఆర్ దే

**స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 103వ జయంతి సందర్భంగా**

**ఎన్ టి ఆర్ విగ్రహాన్ని కి పూల మాల వేస్తున్న కీసరి నాగయ్య**



**మీడియా టుడే గరిడేపల్లి మే 28:**

గరిడేపల్లి, మే 28: తెలంగాణ లో పటేల్, పట్వారి వ్యవస్థను రద్దుచేసి బడుగు బలహీన వర్గాల వారికి అత్యున్నత పదవులు కట్టబెట్టి, తెలుగు ప్రజల గుండెల్లో దేవుడిగా కొలువైన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని లితెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కీసరి నాగయ్య అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 103వ జయంతి సందర్భంగా గురువారం గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని పొనుగోడు, కీతవారిగూడెం , కల్మలచెరువు గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం ఒక వ్యక్తి కాదు... ఒక వ్యవస్థ, ఒక ప్రభంజనం అని అన్నారు. తెలుగు సినిమా పరిశ్రమని మకుటం లేని మహారాజుల వెలుగొంది తన నటనతో చలనచిత్ర రంగంలో ఒక కొత్త గౌరవాన్ని తెచ్చారన్నారు . 60 ఏళ్ల వయసులో, ఎంతోమంది రాజకీయ విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ 1982లో 'తెలుగుదేశం' పార్టీని స్థాపించి. "తెలుగువారి ఆత్మగౌరవం" అనే నినాదంతో చైతన్య రథంపై ఆయన చేసిన పర్యటనలు ఒక చరిత్ర అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యంతో పేదవాడికి పిడికెడు అన్నం పెట్టిజనతా వస్త్రాలు , పక్కా గృహాలు , పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించడం ఆస్తిలో మహిళలకు సమానహక్కు ,మండల వ్యవస్థ ఏర్పాటుచేసి పరిపాలనను ప్రజల వద్దకు చేర్చిన ఘనుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.లినటుడిగా మూడు వందలకు పైగా చిత్రాల్లో నటించి మెప్పించినా, జననాయకుడిగా కోట్లాది మంది గుండెల్లో స్థానం సంపాదించినా అది ఒక్క ఎన్టీఆర్‌కే సాధ్యమైందన్నారు . ముఖ్యమంత్రిగా పదవిని అధిరోహించి ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన ధీరుడు ఎన్టీఆర్ ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా... తెలుగు భాష ఉన్నంతవరకు, తెలుగు సినిమా ఉన్నంతవరకు, తెలుగుజాతి ఉన్నంతవరకు 'అన్నగారు'గా ఆయన మన హృదయాల్లో చిరంజీవిగానే ఉంటారన్నారు. గరిడేపల్లి లో రోగులకు, నిరుపేదలకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి, పొనుగోడు గ్రామంలో పేదలకు పులిహోర పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ ఎన్టీఆర్ అభిమాని స్థానిక ఉపసర్పంచ్ జోగు అరవింద రెడ్డి, పోలగాని సురేష్ గౌడ్ , పాతకోటి లింగారెడ్డి,మాజీ సర్పంచు నందిపాటి సైదులు , బిల్లా వెంకటేశ్వర్లు , బాల్తు రామనాథం , సింగిరెడ్డి వెంకటరెడ్డి , బాల్త్ భాస్కర్ , దొంతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, నందిపాటి బోడయ్య , చామకూరి వెంకటప్పయ్య జుట్టుకొండ అరుణలిమీడసనమెట్ల వీరయ్య ,ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## గానుగుబండ నలువైపుల నుంచి బీటీ రోడ్లు

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో**

**మీడియా టుడే గరిడేపల్లి మే 28:**



అపరభగీరధుడు ,అభివృద్ధి ప్రదాత మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో మట్టి రోడ్లన్నీ బీట్ రోడ్లుగా మారిన వైనం బీట్ రోడ్లను పరిశీలించిన మండల పార్టీ అధ్యక్షుడు అంజన్ రెడ్డి , మాజీ ఎంపీపీ రంగనాథ్, తదనంతరంగరిడేపల్లిమండలం గానుగబండ గ్రామానికి నలువైపులా గానుగబండ నుంచి హనుమంతుల గూడెం గానుగబండ నుంచి కలమలచెరువు మరియు గానుగబండ నుంచి పరె డ్డిగూడెం వరకు ఉన్న మట్టి రోడ్లన్నీ రోడ్లుగా మంజూరు చేయించి త్వరితగతిన తారు రోడ్లను వేయించినందుకు గానుగ బండ గ్రామ ప్రజల తరఫున గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి ప్లెక్సీకి గానుగబండ -కొండాయిగూడెం గ్రామాల కాంగ్రెస్ నాయకులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన మండల కాంగ్రెస్ నాయకులకు కొండాయిగూడెం గ్రామ సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి గానుగ బండ మాజీ ఎంపిటిసి పాకాల పరమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేంద్ర బాబు ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చలకూరి కృష్ణ , బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వార్డు మెంబర్లు వరలక్ష్మి సతీష్ ,,కురు శ్రీను, మరియు గ్రామ పెద్దలు ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మండల ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్

**మీడియా టుడే గరిడేపల్లి మే 28:**



మండలపరిధిలోనిగడ్డిపల్లి మస్జిద్ నందు బక్రీద్ పురస్కరించుకొని ప్రత్యేక నమాజ్ అనంతరం ముస్లిం సోదరులను మర్యాదపూర్వకంగా కలుసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన గరిడే పల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ ప్రేమకు సోదర భావానికి ప్రతీక అని పేర్కొన్నారు ముస్లిం సోదరులు ఆనందోత్సవాల మధ్య పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు సమాజంలో శాంతి ఐక్యత సౌభ్రతత్వం మరియు పెరగాలని కోరుకున్నారు ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గడ్డిపల్లి ఉపసర్పంచ్ షేక్ గులాం గడ్డిపల్లి మైనార్టీ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా మరియు గ్రామ మత పెద్దలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## కీర్తిశేషులు సముద్రాల సూర్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించిన మున్నూరు కాపు పటేల్స్



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

మున్నూరు కాపు పెద్దలు సముద్రాల సూర్యనారాయణ దశ దిన కర్మ ఖమ్మం 3 టౌన్ నందు ఉన్న రత్న గార్డెన్ నందు జరిగింది.కీర్తి శేషులు సూర్య నారాయణ వారి చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించిన మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, సువర్ణపురం సర్పంచ్ పసుపులేటి నాసరయ్య, కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమంతరావు, బచ్చు మధు, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు జాబిశెట్టి శ్రీనివాస్ రావు,జిల్లా కోశాధికారి మదూరి పూర్ణ చందర్ రావు, 3 టౌన్ వ్యాపార వర్గాలు సంకినేని శ్యామ్ సుందర్, గుమ్మడి వల్లి గాంధీ, యర్రా అప్పారావు, బైరిశెట్టి శ్రీనివాస్,కె కె సి చైర్మన్ సి హెచ్ విప్లవ కుమార్, మాజీ కౌన్సిలర్ కొప్పెర నరసింహారావు, గుండపనేని నరసింహారావు మరియు గుంటుపల్లి శ్రీదేవి తదితరులు.. అనంతరం వారి కుమారులు సముద్రాల సత్యనారాయణ మరియు సముద్రాల శ్రీనివాసరావును కలిసి పరామర్శించడం జరిగింది.

## నేలకొండపల్లి ఘనంగా ఎన్టీఆర్ 103జయంతివేడుకలు

**నెలకొండపల్లి మే 27 మీడియా టుడే**





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందు గాపార్టీ జెండా ఆవిష్కరించి ఎన్టీరామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరంఅన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు. తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కినేని నాగేశ్వరరావు జెండా ఎగరేశారు కార్యక్రమంలో కార్యదర్శి మీసం శ్రీనివాసరావు. నేలకొండపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మద్దినేని మహేష్. పావులూరి వెంకటేశ్వరరావు. చౌడం ప్రవీణు. తలసిల రాధాకృష్ణ. నూతక్కి ప్రసాదు. నే లకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సూర్పనేని రామకృష్ణ.కొల్లి అన్నపూర్ణ.సుగుణమ్మ.సీతారాం బాబు.కొర్లకుంట కిరణ్. నరసింహారావు.తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి అంతర్జాతీయ రూపురేఖలు!

**-మంత్రి పొంగులేటి ఆదేశాలతో రూపుదిద్దుకుంటున్న సమగ్ర మాస్టర్ ప్లాన్**

**-చారిత్రక క్షేత్రంలో వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

నేలకొండపల్లి బౌద్ధ మహాస్తూపాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ క్షేత్రం అభివృద్ధి కోసం రూ. 2.50 కోట్ల నిధులు మంజూరైన సంగతి తెలిసిందే. అయితే ఈ నిధులతో పాటు ఈ చారిత్రక క్షేత్రానికి అంతర్జాతీయ స్థాయి హంగులు అద్దేందుకు ఇంకా ఎంత వ్యయం అవుతుంది, ఎలాంటి పనులు చేపట్టాలనే అంశాలపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించిన నేపథ్యంలో గురువారం వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం ఇక్కడ క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది.

**డి.పి.ఆర్ రూపకల్పన కోసం ఉన్నత స్థాయి బృందం**

తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాటి, బుద్ధవనం ప్రాజెక్ట్ మెంటార్ సి.ఆంజనేయ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతాధికారులు, పురావస్తు నిపుణుల బృందం నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని విస్తృతంగా పరిశీలించింది. మంజూరైన రూ. 2.50 కోట్ల నిధుల వినియోగంతో పాటు, భవిష్యత్ నిధుల అంచనాలు, ల్యాండ్ స్కేపింగ్, పర్యాటక హంగుల రూపకల్పనపై నిపుణుల బృందం క్షేత్రస్థాయిలోనే సుదీర్ఘంగా సమీక్షించింది.

**ఎన్‌జీఆర్‌ఐ సహకారంతో భూగర్భ సర్వే**

మాస్టర్ ప్లాన్‌లో భాగంగా, కేవలం ఉపరితల తవ్వకాలకే పరిమితం కాకుండా ఎన్‌జీఆర్‌ఐ సహకారంతో భూగర్భ జియోఫిజికల్ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. దీనిద్వారా భూగర్భంలో దాగివున్న చారిత్రక అవశేషాలను శాస్త్రీయంగా వెలికితీసి రక్షించనున్నారు. అలాగే, పర్యాటక వసతుల విస్తరణ కోసం సుమారు నాలుగు ఎకరాల భూమిని సేకరించాలని తీర్మానించారు.

**ఆధునిక పర్యాటక వసతులు**

ఇక్కడ పర్యాటకుల కోసం చరిత్రను ప్రతిబింబించే త్రీడీ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, ఆడియో-విజువల్ గ్యాలరీలు, ఓపెన్ ఎయిర్ అంఫీ థియేటర్, అంతర్జాతీయ స్థాయి వాకింగ్ మార్గాలు, లైటింగ్ వంటి మౌలిక వసతులను ఈ నివేదికలో చేర్చనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు, పూర్తి వ్యయ అంచనాలతో కూడిన ఈ 'సమగ్ర నివేదిక' ను రాబోయే రెండు నెలల్లో ప్రభుత్వానికి సమర్పిస్తామని వారసత్వ శాఖ డైరెక్టర్ వెల్లడించారు.

# బక్రీద్ ఐక్యతకు చిహ్నం

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్‌నగర్, మే28(మీడియా టుడే)**
బక్రీద్ ఐక్యతకు చిహ్నం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా న్యూ గంజ్, రహమానియా ఈద్గా దగ్గర జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొని, ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, నిస్వార్థ సేవకు ప్రతీక వారు తెలిపారు. ఈ పర్వదినం మనలో సేవాభావం పరస్పర సహకారం వంటి విలువలతో కులమతాలకు అతీతంగా స్నేహ పూర్వకంగా సహనంతో జీవిద్దామని ఆయన పిలుపు నిచ్చారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి, సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# వెల్జీపూర్ గ్రామంలో మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 28**
మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం వెల్జీపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను గౌరవ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు ఉ టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే, వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఖమ్మంలో మహానాడు విజయవంతం

**రెండవ రోజు టీడీపీ శ్రేణులతో దద్దరిల్లిన మహానాడు సభ ప్రాంగణం.**

**-మహిళల ఆటపాటలతో కోలాటాల ముత్యాల సందళ్లతో ముగింపు సభ.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ గారి జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతిసారి ప్రారంభించే మహానాడు కార్యక్రమం జరపడం ఆనవాయితీ ఈసారి భారత ప్రధాని మోదీ పెట్రోల్, డీజిల్, వినియోగం తగ్గించే ప్రక్రియ ఆచరించాలని ప్రకటనతో మహానాడు ను ఈసారి వర్చువల్ స్క్రీన్ మీద ఎక్కడి వారు అక్కడే వీక్షించాలని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు, దానిలో భాగంగానే ఖమ్మం జిల్లాలో భారీ ఎత్తున ప్రారంభమై, మూడు రోజుల మహానాడు ను రెండు రోజులకు కుదించడం వల్ల రెండు రోజుల ఈ కార్యక్రమం మొదటిరోజు రెండవ రోజు ఘనంగా ముగింపు జరిగింది, టిడిపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకే మహానాడు ను ఖమ్మంలో ఏర్పాటు చేయడం జరిగిందని దానికి పార్టీ శ్రేణులు ఎండలు మండుతున్న పెద్ద ఎత్తున హాజరై ఘనంగా విజయవంతం చేసినందుకు వారి అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమ విజయవంతానికి టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సిబ్బంది ఎంతగా శ్రమించి ఎవరికి వారు తమ సహాయాన్ని అందించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం జిల్లా మొదటి స్థానంలో ఉండని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కాపా క్రిష్ణ మోహన్, కేతినేని హరీష్, వనమా వాసు, కొండబాల కర్ణాకర్, వడ్డే విజయ్, తాత సుధాకర్, మల్లెంపాటి అప్పారావు, మందడపు సుధాకర్, వాసిరెడ్డి భాస్కరరావు, గుత్తా సీతయ్య, మీగడ రామారావు, అరెం వరలక్ష్మి, రాజరాజేశ్వరి, ఝాన్సీ, మేకల సత్యవతి, వక్కంతుల వంశీ, నున్న నవీన్, కన్నీటి వృథ్వీ, కూచిపూడి జై, నాగార్జున శ్రీను, మురళీ, మహిళా నాయకురాళ్లు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గ్రామ, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ సర్పంచ్ కడియాల వెంకయ్య సంతాప సభ

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**



**మీడియా టుడే గరిడేపల్లి మే 28:**
పేద ప్రజల సమస్యలపై నిత్యం పోరాటం చేసి అమరులైన వీరుల ఆశయ సాధన కోసం మనందరం కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్య సభ్యులు పోకల వెంకటేశ్వర్లు పార్టీ కార్యకర్తలను కోరారు. ఈరోజు గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ సర్పంచ్ కడియాల వెంకయ్య వర్ధంతి సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపనే ధ్యేయంగా,ఎర్రజెండా పట్టి తెలంగాణ సాయుధ పోరాటం లో పాల్గొని,పేదల తరుపున సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేసి అశువులు బాసిన కామ్రేడ్ కడియాల వెంకయ్య ఆశయ సాధనకు మనందరం పునరుంకితమవుదామని ఆయన ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు కోరారు. గానుగబండ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినారాని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు.వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, గ్రామ సర్పంచ్ కడియాల పద్మ, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు,కట్టా నర్సింహారావు,పంగ సైదులు,పంగ బక్కయ్య, ముండ్ల వెంకన్న,ఈద ప్రసాద్,షేక్ నభిసాయబు, పీరిసాహెబ్, మెండే వెంకన్న,చింతలచెరువు పుల్లయ్య,ఈద సైదులు, పోకల సాంబయ్య,తాళ్ల తిరుపయ్య, నందిపాటి కాశయ్య,గోధుమల ఈశ్వర చారి,తదితరులు పాల్గొన్నారు.

# కందికట్కూర్ ఎల్లమ్మ తల్లి జాతరకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్, కవ్వంపల్లి సత్యనారాయణ

**- నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి దీవెనలు ఉండాలని ప్రార్థన**

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 28**
మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ జాతర వేడుకలకు గౌరవ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు ఉ టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కట్కూర్ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, సంప్రదాయ కళారూపాలు, మంగళహారతులతో ఆయనకు స్వాగతం అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రైతాంగం అభివృద్ధి చెందాలని, ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు నెలకొనాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో గ్రామ దేవతల జాతరలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక భావన పెంపొందించడంలో ఇటువంటి జాతరలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో మానకొండూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అలాగే గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి



మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జాతర సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు బోనాలు సమర్పించగా యువకులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఊట్కూరి రమణారెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి , మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య , గ్రామ కాంగ్రెస్ నాయకులు యాస తిరుపతి, విజయ్,రజినీకాంత్,మహేష్, మరియు మండల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం విశేషంగా నిలిచింది.

# కొనుగోలు కేంద్రాలదగ్గరకు వచ్చి విమర్శలుచేసే హక్కు బీజేపీకి లేదు

**భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వెంపటి భువన సుందర్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే28**
తెలంగాణలో వరి పంట (వడ్ల) కొనుగోలు వ్యవహారంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును హేయమైన విధానం సిగ్గుచేటు అని అన్నారు. కొనుగోలు బాధ్యత కేంద్రానిదే దేశంలో పండిన ప్రతి గింజను సేకరించి, బఫర్ స్టాక్ నిర్వహించాల్సిన ప్రాథమిక చట్టబద్ధమైన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా అన్నారు.నిధుల విడుదలలో ఆలస్యం వడ్ల కొనుగోళ్లకు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాల్సిన సబ్సిడీలు,మిల్లింగ్ బకాయిలను సకాలంలో విడుదల చేయకుండా కేంద్రంఇబ్బందులకు గురిచేస్తోంది అన్నారు. కోటాల తగ్గింపు తెలంగాణ నుండి సేకరించే బియ్యం కోటాను (టార్గెటెడ్ క్వాంటిటీ) ప్రతి ఏటా కేంద్రం తగ్గించుకుంటూ వస్తూ రైతులను ఆందోళనలోకి నెడుతోంది అన్నారు.నియంత్రణ నిబంధనల తేమ శాతం, నూకల శాతం పేరుతో కఠినమైన నిబంధనలు పెట్టి, ధాన్యం సేకరణను ఆలస్యం చేయడానికి కేంద్రం కుంటిసాకులు వెతుకుతోంది అని ఆశాభవం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు ఎవరివి వడ్ల కొనుగోలు కేంద్రాలు ( ఐకెపి , పిఎసిఎస్ కేంద్రాలు) పూర్తిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్నాయన్నారు. అక్కడ బీజేపీకి ఎటువంటి అధికారిక పాత్ర లేదు,ఢిల్లీలో ఎందుకు ఒత్తిడి చేయరు,తెలంగాణ బీజేపీ ఎంపీలు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రం నుండి ఎక్కువ ధాన్యం సేకరించాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలి తప్ప,ఇక్కడకు వచ్చి రాజకీయంచేయడంసిగ్గుచేటు అన్నారు.రాష్ట్ర రైతులపై



మొసలి కన్నీరు కేంద్రంలో అధికారంలో ఉండి ధాన్యం కొనకుండా మొండిచేయి చూపిస్తూ,ఇక్కడ ఉండబడినకొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చి డ్రామాలు ఆడుతున్నారు.కేంద్రంలో కూర్చున్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రైతులను నిలువునా ముంచుతోంది అన్నారు.(ఎఫ్ సి ఐ)ద్వారా వడ్లు కొనాల్సిన బాధ్యత ప్రధాని మోదీకి లేదా? ఇక్కడున్న బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లి కేంద్రంతో వడ్ల కోటా పెంచించాల్సింది పోయి,ఇక్కడ కొనుగోలు కేంద్రాల దగ్గర వచ్చి ఫొటోలకు పోజులిస్తున్నారు అని అన్నారు. వడ్ల సేకరణపై కేంద్రానికి చేతకాక,ఆనెపాన్ని తెలంగాణ ప్రభుత్వంపై (కాంగ్రెస్)నెట్టాలని చూస్తే తెలంగాణ రైతాంగం ఊరుకోదు"వాస్తవాల మీద రైతు ప్రయోజనం మీద గౌరవప్రదమైన రాజకీయం చేయాలి తప్ప,ఒక రైతు తన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్మి రాజకీయం కోసం తోటి రైతులను ఇబ్బంది చేసే విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసే విధంగా చేస్తే వారి పై ఎఫ్ఐఆర్ బుక్ అయ్యిందిఅన్నారు.చట్టం తన పని తాను చేసుకుపోతుంది, దాన్ని రాజకీయం చేయొద్దు అని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వెంపటి భువన సుందర్ బిజెపి నాయకులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రతి పౌరుడికి సమగ్ర సంక్షేమ కాం

**- సీఎం రేవంత్ రెడ్డి**

**బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే,మే 28:**
రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో ఉండేలా 'సమగ్ర సంక్షేమ కార్డును (యూనిఫైడ్ కార్డ్ ) రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా,ఏ పథకం కింద,ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు.తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,సీఎస్ రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితర ఉన్నతాధికారుల సమీక్షలో సీఎం ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించారు.సమగ్ర సంక్షేమ కార్డ్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకేచోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుంది దన్నారు. నిజమైన అర్హులకు పథకాలు మరింత ఖచ్చితంగా చేరుతాయన్నారు. అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు.ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు,ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సీఎం సూచించారు .టెక్నాలజీపై పట్టున్న,మరియు పనిచేసే యువ ప్రభుత్వ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు.ఈ కార్డులో ఆరోగ్యశ్రీ,



ముఖ్యమంత్రి సహాయ నిధి,ఫీజు రీయింబర్స్ మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఇన్సూరెన్స్ పథకాలు, ప్రభుత్వం తీసుకువస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డుకు అనుసంధానించాలన్నారు. లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశించారు.ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ ఉండాలని సీఎం సూచించారు ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం వెంటనే పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని, వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా సమగ్ర సంక్షేమ కార్డ్ తో లింక్ చేయాలని చెప్పారు.కేరళ నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లే ఉద్యోగులకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు .నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలతో పాటు, పాస్‌పోర్టులు, వీసాల జారీకి సంబంధించిన సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే, అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని తెలిపారు. పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

మీడియా టుడే

శుక్రవారం, మే 29, 2026

# జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు హాజరౌచున్న సిరిసిల్ల కిక్ బాక్సర్లు

రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , మే 28



జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు వెళుతున్న సిరిసిల్ల కిక్ బాక్సర్లు గురువారం రోజున ఒరిస్సా రాష్ట్రానికి బయలుదేరడం జరిగింది. ఈనెల 30.05.2026 శనివారం నుండి 03.06.2026 బుధవారం వరకు కుర్ద లోని కే టి గ్లోబల్ స్కూల్ నందు జరిగే జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ జూనియర్ పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ తరపున మాస్టర్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇద్దరు కిక్ బాక్సర్లు చోడిబోయిన లోకేష్, ఎర్నాల రాజశేఖర్ లు పాయింట్ ఫైట్, కిక్ లైట్, మ్యూజికల్ ఫామ్ ఈవెంట్ల లో పాల్గొనడానికి బయలుదేరడం జరిగింది.వీరికి కోచ్ గా ఎనగందుల శ్రీనివాస్ వ్యవహరించడం జరుగుతుందని స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు

# నేలకొండపల్లిలో బిజెపిమండల స్థాయి బిఎల్ఎ టు సమావేశం

నేలకొండపల్లి మే 28
వీడియో టుడే



బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బి ఎల్ ఏ వన్ నగర కంటి వీరభద్రం పాల్గొన్నారు. జూన్లో జరిగే ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో బిజెపి బి ఎల్ ఎ టూ లు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఓటర్ల సవరణ కార్యక్రమం జరుగుతుందని పాలేరు నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బిజెపి నాయకులు ఐక్యంగా పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయి గోవిందరావు. బిజెపి అధికార ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం. భారతీయ జనతా పార్టీయువ మోర్చానేలకొండపల్లిమండల అధ్యక్షుడు కార్యదర్శిలు తంగేళ్ల సతీష్ జెల్లా సురేష్ ఎస్టి మోర్చా నాయకుడు తేజవత్ నాగరాజు. బిజెపి నాయకులు ఎలిగేటి గిరి. పిట్టల సూరిబాబు. పి.దివాకర్. డి వేణుబాబు. ఎలిగేటి వెంకటేష్. మూడు రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగడంతో సరి చేయించిన సర్పంచ్



భూపాలపల్లి / గణపురం మీడియా టుడే మే 28

గణపురం మండలంఅప్పయ్య పల్లి గ్రామంలో ఈదురు గాలులకు కరెంటు తీగలు తెగిపోవడం జరిగింది గ్రామ ప్రజలు సర్పంచ్ “ఎలకపల్లి రమేష్” కి సమాచారం అందించగా వారు కరెంటు ఏఈ ఫోన్ చేయగా కరెంటు సిబ్బంది అందరూ అంత్యపుష్కరాల డ్యూటీకి వెళ్లారని సమాధానం చెప్పడంతో కరెంటు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు కరెంటు వారిని పిలిపించి ప్రమాదాలు జరగకుండ గ్రామ ప్రజలు ఇబ్బంది పడకుండా కరెంటు వైర్ తీయగలను సరి చేయడం జరిగింది సర్పంచ్ పనితీరుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు


# మృతుల కుటుంబాలను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి



భూపాలపల్లి / శాయంపేట మీడియా టుడే మే 28

శాయంపేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు బాసని నవీన్ తండ్రి బాసని బిక్షపతి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి పరామర్శించారు.అలాగే మైలారం గ్రామంలో బీజేపీ బూత్ అమ్మమ్మ బొంతల ఎల్లమ్మ మరియు మోతే జనయ్య ఇటీవల కాలంలో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవికిరణ్, మండల అధ్యక్షుడు రామకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి, కార్యదర్శి మేకల సుమన్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా బిఆరెస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిసూ ఆ మాటలను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి డిమాండ్



మంచిర్యాల జిల్లా బిఆరెస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆ మాటలను వెనక్కి తీసుకోవాలని మందమర్రి పట్టణం కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి డిమాండ్ చేశారు. మందమర్రి ప్రెస్క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి,మంచిర్యాల జిల్లా ఎఐ సెల్ జిల్లా ఛైర్మెన్ పైడిమల్ల నర్సింగ్, పట్టణ అధికార ప్రతినిధి సట్ల సంతోష్,సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బిఆరెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పుడు ఉన్న వారికి అనుబంధ సంఘాల టిబిజికెఎస్ నాయకులను ఉపయోగించి సింగరేణి కార్మికలను మభ్యపెట్టి కారుణ్య నియామకాల ద్వారా సొమ్మును కూడా పెట్టుకొని కార్మికులను మోసం చేసిన ఘనత మీ పార్టీ వారిది అని గుర్తు చేశారు. ఈ రోజున చెన్నూరు నియోజకవర్గం లో బిఆరెస్ పార్టీ నాయకులు , టిబిజికెఎస్ నాయకులు ప్రజల కోసం , కార్మికల కోసం ప్రతి పక్ష నాయకులుగా ఆరోపణలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి కానీ నాయకులను , కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా చేస్తూ సస్యశ్యామలంగా ఉన్న రాష్ట్రాన్ని విద్వంసం చేసే విధంగా వారి వాఖ్యలు కార్మికులను భయాందోళనకు గురి చేసే విధంగా, ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపే విధంగా , కలిసి ఉన్న ప్రజాస్వామ్య ఉన్న స్నేహ పూరిత రాజకీయ నాయకుల అధ్య చర్చి పెట్టే విధాన ఉన్న వారు వ్యాఖ్యలు మంచిది కాదు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని మండి పడ్డారు.అలాగే యువతను తప్పు దోవ పట్టిస్తూ మద్యానికి బానిసిగా చేసి వారి రాజకీయ స్వలాభం కోసం యువతను వాడుకొని వారి భవిష్యత్ ను నాశనం చేస్తున్నారు అని అది యువత గమనించాలి అని గుర్తుచేశారు.అలాగే ఒక సింగరేణి సంస్థ ను జిఎం కార్యాలయం, సింగరేణి భవన్ లను కాల్చండి, అలాగే కేంద్ర రాష్ట ప్రభుత్వ ఆస్తులు రైల్వే లైన్లను కోసి వేయండి అని విద్వేషపూరిత మాటలు ఒక ప్రజా ప్రతినిధిగా మాట్లాడటం సిగ్గు చేటు అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రజల కోసం , ప్రజా సంక్షేమ పథకాలు , ముక్యంగా రాష్ట్ర కార్మిక గనుల ఉపాధి శిక్షణ జియాలజి ఫ్యాక్టరీల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూరు నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అధికారం కోల్పోయి మతిస్థితం కోల్పోయి మానసికంగా ప్రభుత్వం పై చేస్తున్న ఆరోపణలు సిగ్గు చేటు వారు ఒకసారి ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాలి అని దానికి మేము కూడా బాల్క సుమన్ కు మా వంతుగా కృషి చేస్తాము అని ఎద్దేవ చేశారు.ఎలానూ పిచ్చి కూతలు మాట్లాడితే మరొకసారి చెన్నూరు నియోజకవర్గ ప్రజలు ఇంతకు ముందు మీకు చెప్పిన బుద్ధి మరొకసారి మీ తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి , మాజీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని , సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సొత్కు ఉదయ్, ఎస్సీ సెల్ మంచిర్యాల జిల్లా ఛైర్మెన్ పైడిమల్ల నర్సింగ్, సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్,నేరువట్ల శ్రీనివాస్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ పాషా, పట్టణ ఉపాధ్యక్షులు, వీరన్న, బండి శంకర్,, బేర వేణు గోపాల్, ప్రధాన కార్యదర్శులు వనం నర్సయ్య,దుర్గం ప్రభాకర్, కొలిపాక సదానందం,పట్టణ అధికార ప్రతినిధి సట్ల సంతోష్, మహిళా నాయకులు బత్తుల సరిత, రాధ, సమత, మహిళా సీనియర్ నాయకురాలు పోచంపల్లి లక్ష్మీ పట్టణ కార్యదర్శి రెడ్డి ఆయులయ్య, నాయకులు ఎర్ర రాజు, తుంగపిండి శంకర్, ఆడెపు వేణు, సామెల్, మధు, సంపత్ , రవి, రామ్,గాదె రాములు నామిని ముత్తయ్య, రాజేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, సాత్విక్,రాజు,మీడియా , కమ్యూనికేషన్స్ ఇంచార్జీ చిప్పకుర్తి శశిధర్,సోషల్ మీడియా ఇంచార్జీ మూడరపు శేఖర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిగా తోపాజి అనంత కిషన్ నియామకం:-జగ్గారెడ్డి

సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో మే28.



సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పార్టీ వ్యవహారాలలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగ్గారెడ్డి తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయి ఇంచార్జిగా మరియు మున్సిపల్ వ్యవహారాల ఇంచార్జిగా తోపాజి అనంత కిషన్ను నియమించినట్లు వెల్లడించారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.పట్టణ కాంగ్రెస్ కమిటీ నియామకాల వ్యవహారాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, పార్టీ శ్రేణుల్లో ఐక్యతను పెంపొందించాలని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా యువత, మహిళలు, సాధారణ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తూ పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు.అదేవిధంగా సమన్వయ కర్తలుగా కంబలపల్లి రాంరెడ్డి, సీడీసీ చైర్మన్ సిద్ధన్న, బ్లాక్ ప్రెసిడెంట్, నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు కలిసి పనిచేయాలని సూచించారు. స్థానిక స్థాయిలో పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై పోరాటాలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, బూత్ స్థాయి బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.సదాశివపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలమైన స్థానం తీసుకురావడమే లక్ష్యమని, కార్యకర్తల సమిష్టి కృషితో రానున్న రోజుల్లో పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని జగ్గారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకంతో పట్టణ కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

# రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసింది

**అకాల వర్షానికి తడిసి,మొలకెత్తిన వడ్లను సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి**

**బాసు హనుమంతు నాయుడు**



జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 28)

గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో మొన్న కురిసిన అకాల వర్షానికి తడిసి,మొలకెత్తిన ధాన్యాన్ని(వడ్ల) ను పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు పరిశీలించి,రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎన్నో ఆశలతో తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే అక్కడ రోజుల తరబడి పంటను రోడ్లపైనే పడేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇక ఇదే సమయంలో అకాల వర్షాలు కురవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద పేరుకుపోయిన వడ్లు పూర్తిగా తడిసి మొలకెత్తాయని రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని తెలిపారు.కష్టపడి పండించిన పంట కళ్లముందే నాశనం అవుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెస్తే గన్ని బ్యాగులు హమాలి లారీలు లేక రోజులు తరబడి కేంద్రాల్లో రైతులు పడికాపులు కాసే పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు రైతులు ఎదుర్కొంటున్న దారుణ పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.గత 25 రోజుల నుంచి వడ్లను కొనుగోలు కేంద్రంలో ఉంచిన,మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో కర్ణాటక రాష్ట్రం రాయచూర్ రైస్ మిల్ ప్రైవేట్ దళారులకు రైతులు వడ్లు అమ్ముకుంటున్నారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షానికి రైతులు తీవ్ర నష్టపోయారని ఆరోపించారు అకాల వర్షానికి తడిసి, మొలకెత్తిన వడ్ల రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పటేల్ జనార్దన్ రెడ్డి, శేఖర్ నాయుడు,చక్రీధర్ రెడ్డి వెంకటేష్ నాయుడు,తిమ్మప్ప గౌడ్,రాముడు, పూడూరు రఘు నాయుడు,రమేష్, డ్యామ్ శ్రీను రాము వినయ్ తిమ్మప్ప హరి కృష్ణ మధు మోహన్ భాస్కర్ నాగరాజు కృష్ణ,రాజు,మహేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో అఖిల భారత దళిత కాంగ్రెస్ సమావేశం

**రాహుల్ గాంధీ సమక్షంలో జిల్లా ఎస్సీ సెల్ ఛైర్మన్ నియామక పత్రం అందుకున్న గాంగేరి శ్రీహరి**

సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, మే 28:



ఢిల్లీలోని ఇందిరా భవన్లో జరిగిన అఖిల భారత దళిత కాంగ్రెస్ సమావేశంలో సంగారెడ్డి పట్టణానికి చెందిన గాంగేరి శ్రీహరి జిల్లా ఎస్సీ సెల్ ఛైర్మన్గా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షులు రాజేంద్ర పాల్ గౌతమ్, జాతీయ సలహాదారు కొప్పుల రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు కవంపల్లి సత్యనారాయణ తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో దళితుల సమస్యలపై సమర్థవంతంగా పని చేయాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు.సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ దేశంలో బీజేపీ పాలనలో దళితులపై దాడులు, అన్యాయాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులకు జరుగుతున్న అన్యాయాలపై కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు పోరాడుతుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ కోసం అట్రాసిటీ చట్టాన్ని తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదలు, బడుగు బలహీన వర్గాలు, దళితుల పక్షాన నిలుస్తుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.జిల్లా ఎస్సీ సెల్ ఛైర్మన్గా నియామకం పొందిన గాంగేరి శ్రీహరికి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ నియామకం ద్వారా జిల్లాలో దళితుల సమస్యల పరిష్కారానికి మరింత బలంగా పని చేస్తామని నాయకులు

## హైదరాబాద్‌కు చెందిన అంతర్జాతీయ షూటర్ ఇషా సింగ్ కు అభినందనలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 28:**
ISSF ప్రపంచ కప్-2026 షూటింగ్‌లో అసాధారణ ప్రతిభ కనబరిచి చారిత్రాత్మక విజయం సాధించిన ఇషా సింగ్‌కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.మ్యూనిచ్‌లో జరుగుతున్న ×ూాఖీ వరల్డ్ కప్ మహిళల 25 మీటర్ల పిస్టల్ ఫైనల్లో 43 హిట్స్ సాధించి అద్భుతమైన స్కోర్‌తో ప్రపంచ రికార్డును బద్దలు కొట్టిన ఇషా,సాధించిన విజయం భారత షూటింగ్ క్రీడా చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.హైదరాబాద్‌కు చెందిన ఇషా సింగ్ తన అంకితభావం,క్రమశిక్షణ మరియు పట్టుదలతో లక్షల మందికి స్ఫూర్తిగా నిలుస్తోందని ప్రశంసించారు .ఆమె అద్భుతమైన ప్రదర్శన భారత క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని,భారత క్రీడల ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని అన్నారు.ఇషా సింగ్ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని, ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఆమె దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## వికలాంగుల విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలి

**భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి**

**రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్**



**సూర్యాపేట జిల్లా మే 28 (మీడియా టుడే)-:**
సూర్యాపేట జిల్లా మలక్పేటలో గురువారం ప్రభుత్వ ఉద్యోగం సాధించిన బానోత్ రవి చెందును శాలతో సత్కరించి సన్మానించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఈ సందర్భంగా గిద్దె రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులైన విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేక స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. గురువారం మలక్పేటలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన కామారెడ్డి జిల్లా మొహమ్మద్ నగర్ మండలం తుంకిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన వికలాంగుడు బానోత్ రవి చందు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ఎంతో మంది వికలాంగులు పట్టుదలతో కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, రవి చందు అందుకు నిదర్శనమని కొనియాడారు. రవి చందు సాధించిన విజయాన్ని ఆదర్శంగా తీసుకుని, తోటి వికలాంగులందరూ మరింత కష్టపడి ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలని పిలుపునిచ్చిన ఆయన వికలాంగులు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడకుండా, వారికి సరైన శిక్షణ మరియు తోడ్పాటు అందించే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని, అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక స్టడీ సర్కిల్లు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ దిశగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో దివ్యాంగుల ఉద్యోగుల సాధన సమితి అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు జి యుగేందర్ సెక్రటరీ బేతు శ్రీను ప్రధాన కార్యదర్శి ఆర్ ఆంజనేయులు ట్రెజరరీ ఏ అశోక్ గౌరవ సలహాదారు ఫౌండర్ శివరాజ్ సార్ విద్యార్థి సంఘం నాయకులు కొర్ర రమేష్ లాలు రెడ్డి మల్ల అంజి కొర్ర రాము కే స్వామి వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు పిల్లి అంజయ్య స్పెషల్ బిఈడి అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు వాంకుడోత్ లాల్ సింగ్ ఉపేందర్ సైదులు నారాయణ శ్రీను లక్ష్మారెడ్డి కాసు మల్ల వీరస్వామి మేఘనాథ్ ఎం పండరి జె మల్లేష్ పలువురు చైతన్యపురి హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

**గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు గౌడ్**



**మునగాల మే 28 (మీడియా టుడే)-:**
మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాధ వృద్ధాశ్రమం లో గురువారం గీత కార్మిక రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు గౌడ్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా వృద్ధుల మంచి చెడు సమాచారం అడిగి తెలుసుకున్నారు అనంతరం పండ్లు దుస్తులు పంపిణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు కాసాని వీరస్వామి ముకుందాపురం శ్రీనివాస్ గౌడ్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోదాడ ఉపేందర్ గారు తదితరులు పాల్గొన్నారు

## పశువుల పాలిట శాపంగా ప్లాస్టిక్ కవర్లు

**- డా. పి. పెంటయ్య, అసిస్టెంట్ డైరెక్టర్**

**మేక పొట్టలో రెండు కిలోల ప్లాస్టిక్ తొలగింపు**

**కోదాడ, మే 28 (మీడియా టుడే)-:**
రోజురోజుకీ విస్తరిస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు మూగజీవుల పొట్టల్లో మృత్యువుగా పేరుకుపోయి, పెంపకం దారులకు తీవ్ర మానసిక క్షోభను, ఆర్థిక నష్టాల్ని కలిగిస్తున్నాయి.హుజూర్నగర్ పట్టణం లో మేకలు పెంచుకుంటున్న ఉపేంద్రమ్మ తన మేక నెలరోజులుగా సరిగా మేతమేయక మధ్యమధ్యలో విపరీతమైన కడుపునొప్పితో బాధపడుతుంటే స్థానికంగా నొప్పులకు వైద్యం చేయించారు. ఫలితం లేక మెరుగైన వైద్యానికి నేడు కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలకు తీసుకురాగా అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య శస్త్ర చికిత్స ద్వారా మేక పొట్టలోనుండి సుమారు మూడు కిలోలు ఉండచుట్టుకొని పోయిన ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. అనంతరం మాట్లాడుతూ జంతు



యజమానులు తమ జీవాలను చెత్త దిబ్బలపై, పండ్ల బండ్ల వద్ద , హోటళ్ల వద్ద, ప్లాస్టిక్ కవర్లు ఉన్నచోట మేపరాదని , ఆదమరచి వేల రూపాయల జీవాలను ప్లాస్టిక్ భూతానికి బలిచేసుకోవద్దని యజమానులకు సూచించారు శస్త్ర చికిత్సలో సిబ్బంది రాజు, చంద్రకళ, సాగర్, రాజేష్ పాల్గొన్నారు

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలి : జీఎం దుర్గం రామ్ చందర్**



మణుగూరు,మే28( మీడియా టుడే):
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం ముస్తాబవుతోంది. ఈ మేరకు మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామ్ చందర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి వేడుకల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ,జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మణుగూరు ఏరియాలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వేడుకలలో భాగంగా ఉదయం కమ్యూనిటీ హాల్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూజలు నిర్వహించి పూలమాలలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం, హనుమాన్ టెంపుల్ సమీపంలోని అమరవీరుల స్థూపం, కొమరం భీమ్ విగ్రహం, దాకలి ఐలమ్మ విగ్రహాలకు నివాళులు అర్పించనున్నట్లు వెల్లడించారు.తదుపరి జీఎం కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణతో పాటు ప్రత్యేక సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మణుగూరు ఏరియాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, సేవా సభ్యులు, సింగరేణి పాఠశాల విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా సాయంత్రం పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో భారీ స్థాయిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ప్రముఖ కళాకారులతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున సింగరేణి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా కుర్చీలు, మంచినీటి సౌకర్యం, లైటింగ్, పార్కింగ్, పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం శ్రీనివాస దారి, ఏఎస్‌వో డి.వి. రామారావు, ఏజీఎం (ఐఈడి) సిహెచ్. రాంబాబు, ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేశ్, ప్రాజెక్ట్ అధికారి కెపీయూజీ వేణుమాధవ్, ప్రాజెక్ట్ అధికారి ఎంఎన్‌జీఓసీ ఈ. శ్రీనివాస్, డీజీఎం (కేసీహెచ్‌పీ) మధన్ నాయక్, డీజీఎం (సివిల్) జి. శివ ప్రసాద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి కే. స్వప్న, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కరాలలో ఒడిస్సీ నృత్య వైభవంతో భక్తులకు అహ్లాదకరంగా అబ్బురపరిచాయి.

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/కాళేశ్వరంమీడియా టుడే మే 28**
:కాళేశ్వరంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న పవిత్ర సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా దేవాదాయ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పరంపర ఫౌండేషన్ నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.సందర్భంగా గురువారం ఒడిస్సీ నృత్య కళాకారులు అద్భుతమైన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. భారతీయ ఆధ్యాత్మికత, సంగీతం, లయ,భావవ్యక్తీకరణల సమ్మేళనంగా సాగిన ఈ ప్రదర్శనలు విశేష ఆదరణ పొందాయి.కార్యక్రమం ప్రారంభంలో మంగళాచరణ్ ప్రదర్శించబడింది. మహాకవి కాళిదాసు రచించిన శ్యామలా దండకంలోని మాణిక్య వీణా శ్లోకాన్ని ఆధారంగా తీసుకొని మాతంగి దేవిని స్తుతిస్తూ ఈ నృత్యాన్ని ఆవిష్కరించారు. వీణా వాయిస్తున్న దేవి స్వరూపం, చంద్రకళ, కదంబవన విహారం, సంగీత ప్రియత వంటి భావాలను హావభావాలతో అద్భుతంగా ప్రదర్శించారు. అనంతరం త్రిఖండి ప్రణామం ద్వారా దేవతలకు, గురువులకు, ప్రేక్షకులకు నమస్కారం సమర్పించారు.తదుపరి “బట్టు” అనే స్వచ్ఛ నృత్య అంశాన్ని ప్రదర్శించారు. ఒడిస్సీ నృత్యంలో అత్యంత క్లిష్టమైన ఈ ప్రదర్శనలో వీణ, మృదంగం, మంజీరాలు, వేణువు వాయిస్తున్న శిల్ప భంగిమలను నృత్య రూపంలో ఆవిష్కరించి ఒడిశా దేవాలయ శిల్ప సంపదను ప్రతిబింబించారు.అనంతరం “పల్లవి” ప్రదర్శనలో సంగీతం, లయ, నృత్య కదలికల సమన్వయాన్ని ఎంతో సౌందర్యంగా ఆవిష్కరించారు. సంకరాభరణం రాగంలో సాగిన ఈ నృత్యం లయబద్ధ కదలికలతో




ప్రేక్షకులను ఆకట్టుకుంది.తదుపరి “శివ పంచాక్షరి” ప్రదర్శనలో పరమశివుని తాండవ రూపాన్ని శక్తివంతంగా చిత్రీకరించారు. జటాజూటంలో గంగాధరుడు, అర్ధచంద్రధారి, త్రిశూలధారి, డమరుక నాదంతో కామదేవుని దహనం చేసిన మహాదేవుని మహిమను నర్తకులు హావభావాలతో అద్భుతంగా ప్రదర్శించారు.చివరిగా “మోక్ష” -- మహాకాళి స్తుతితో కార్యక్రమం ముగిసింది. మహాకాళి దేవి ఉగ్రరూపం, సృష్టి-స్థితి-లయలకు మూలమైన ఆదిశక్తి స్వరూపాన్ని ఒడిస్సీ నృత్య భాషలో హృద్యంగా ఆవిష్కరించారు. భక్తి, శక్తి, తత్వబోధల సమ్మేళనంగా సాగిన ఈ ప్రదర్శన ప్రేక్షకులను ఆధ్యాత్మిక అనుభూతిలో ముంచెత్తింది.సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సాంస్కృతిక కార్యక్రమాలు భారతీయ శాస్త్రీయ కళల వైభవాన్ని ప్రతిబింబిస్తూ కాళేశ్వరాన్నిఆధ్యాత్మిక-సాంస్కృతిక కేంద్రంగా నిలుపుతున్నాయి అని భక్తులు తమ ఆశా భాగవతం వ్యక్తం చేస్తున్నారు.

## నర్సింహా పురం గ్రామం లో. ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు.



**మునగాల మే 28 (మీడియా టుడే)-:**
మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామం లో. శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మండపం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన. స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి. గజమాలలు. వేసి. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నివాళులు అర్పించిన. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. తరాలు మారిన తరగని అభిమానాన్ని చూరగొన్న. మహనీయుడు మహానుభావుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు. సినీ రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజు. తెలుగు వారి. ఖ్యాతిని దశ దిశల వ్యాపింపజేసి. ప్రత్యేక గుర్తింపు తెచ్చి పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో అఖండ విజయం సాధించి. ముఖ్యమంత్రిగా . ఎన్నికై. తొలిసారి ప్రాంతీయ పార్టీ. దేశ రాజకీయాల్లో. చక్రం తిప్పి నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా ఢిల్లీ రాజకీయాలని శాసించిన. రాజకీయ దురంధరుడు బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించి రాజకీయ ఉపాధి కల్పించిన . మహా నేత. ప్రతి పేదవాడికి. అండగా నిలిచి కూడు గూడు గుడ్డ. కల్పించిన. రాజనీతిజ్ఞుడు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని. నమ్మి . ఎన్నో నూతన సంస్కరణలకు ఆద్యుడు. తెలుగువారికి ఆరాధ్య దైవం. స్వర్గీయ నందమూరి తారక రామారావు అని. నేటితరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్. దీ=ూ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మ చిన్న వెంకన్న టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు కేశబోయిన నాగరాజు. దీజీూ మండల ఉపాధ్యక్షులు వీరబోయిన వినోద్ చీ= అభిమానులు వీరాస్వామి. శ్రీను . వెంకన్న .వీరబాబు .పుల్లయ్య .పిచ్చయ్య నారయ్య. అంజయ్య. లింగయ్య యాదగిరి. నరేష్ . మురళి .లింగయ్య రామస్వామి. పూర్ణయ్య . వెంకటేశ్వర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు.


**ఎస్ సి ఎం ఎల్ యు ఐ ఎన్ టి యు సి డిప్యూటీజనరల్ సెక్రెటరీ రత్నం సమ్మిరెడ్డి**

**భూపాలపల్లి/ మీడియా టుడే మే 28**
భూపాలపల్లి ఏరియా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రత్నం సమ్మిరెడ్డి బక్రీద్ పండగ సందర్భంగా మాట్లాడుతూ త్యాగం, విశ్వాసం, అల్లాహ్ ఆజ్ఞల పట్ల



సంపూర్ణ విధేయతకు ప్రతీక అయిన బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులందరికీ సమ్మిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. హజ్రత్ ఇబ్రహీం చూపిన త్యాగ భావం మానవాళికి ఆదర్శం. సమాజ శ్రేయస్సు, సోదరభావం, మానవతా విలువలు వెల్లివిరిసే బక్రీద్ పండుగను ఆ అల్లాహ్ దీవెనలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

# ఐఎంఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**జగిత్యాల మీడియా టుడే- మే 28**

ఎండకాలం రక్తదాతల సహకారంతో రక్తదాన శిబిరాలు నిర్వహి స్తున్నప్పటికీ ఇంకా రోగులకు రక్తం కొరత తీరటం లేదని దాని కొరకు మరింతమంది రక్త దాతలు ముందుకు రావాలని ఐఎంఏ జగిత్యాల శాఖ కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్లో ఐఎంఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి రక్తదాతలే రేపటి ప్రాణదాతలను కొనియాడారు.ఎంఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ రక్తదాతల సహకారంతో రోగులకు రక్తం కొరత లేకుండా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. వీరు ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రతి మాసం చివరి వారంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తం కొరత తీరుటకు కృషి చేయాలని కోరారు.ఈ శిబిరంలో 10 మంది జగిత్యాల గ్రామీణ మరియు పట్టణ ప్రాంతం ప్రజలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సభ్యులు మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి సరిత తిరుపతయ్య .



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 28)**

బక్రీద్ పండుగ సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రం లోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో సరిత తిరుపతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.అల్లాహ్ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సరితమ్మ ని ఆత్మీయంగా స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు.వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి, త్యాగానికి నిదర్శనం బక్రీద్ పర్వదినం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 28**



శేరిలింగంపల్లి డివిజన్... గోపినగర్ లోని ఈద్గా లో ఘనంగా నిర్వహించిన బక్రీద్ పండుగ వేడుకలకు కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలనాడు ఇబ్రహీం అలైసలాం తన కుమారున్ని దైవమార్గంలో బలి ఇచ్చేందుకు ఉపక్రమించటం అయన త్యాగానికి పరాకాష్ట అని వివరించారు. ఆ త్యాగాన్ని మననం చేసుకోవడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని అన్నారు.బక్రీద్ పండుగ మానవత్వానికి, త్యాగానికి నిదర్శనమని.. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. డివిజన్ అభివృద్ధికి అన్ని వర్గాల సహకారం అవసరం అని కార్పొరేటర్ పేర్కొన్నారు.త్యాగానికి, ఐక్యతకు ప్రతీక అయిన బక్రీద్ పండుగను అందరూ సామరస్యంగా, సోదరభావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షైక్ గఫర్, జాకేర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, గఫుర్, ఎక్బాల్, షకీల్, అజామ్, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ముక్రమ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపినగర్ అంబేద్కర్ భవన్ ప్రెసిడెంట్ రమేష్, శ్రీకాంత్ దేవులపల్లి, ఇజాజ్, ముక్రమ్, అషు, సల్మాన్, తాహెర్, అజార్, షైబాజ్, జావీద్, దావుద్, సుధాకర్ రెడ్డి, మహేందర్ సింగ్, నర్సింహా, మహేష్, సందీప్, కృష్ణ, చారీ, గౌస్, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజామాబాదు లో బక్రీద్ పండుగ బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

**నిజామాబాదు మే28 (మీడియా టుడే ప్రతినిధి)**



బక్రీద్ పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్లలో పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది.ఈ సందర్భంగా నేడు టౌన్ 5 పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఈద్గా పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు , ట్రాఫిక్ నియంత్రణ , పార్కింగ్ సదుపాయాలు , భక్తుల రాకపోకలు , సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పండుగకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని , శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.అలాగే ప్రజలు పరస్పర సహకారంతో పండుగను సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ , హోంగార్డ్ ఏసిపి దీపక్ చంద్ర , సీఐలు, ఎస్సైలు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమం




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 28 :**

కరీంనగర్ పట్టణంలోని మార్కెట్ రోడ్‌లో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రస్తుతం ఎండలు తీవ్రంగా మండిపోతుండటంతో దాహంతో అలమటిస్తున్న ప్రయాణికులు, భక్తులకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రయాణికులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు.ప్లాస్టిక్ రహిత కరీంనగర్ అనే నినాదంతో పేపర్ గ్లాస్ లలో మజ్జిగ పంపిణీ చేశారు.దాదాపు 1500 మందికి పైగా దాహార్తిని తీర్చగా, మజ్జిగ సేవించిన వారు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి పాల్గొన్నారు. అలాగే సభ్యులు గట్టు శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, పల్లేర్ల శ్రీనివాస్, పడకంటి శ్రీనివాస్, పైడ శ్రీనివాస్, గాండ్ల శ్రీనివాస్, సామ శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, తౌదుపునూరి శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, గోనె శ్రీనివాస్, అవధూత శ్రీనివాస్, కోట శ్రీనివాస్, పడమటింటి శ్రీనివాస్, చెన్నాడి శ్రీనివాస్, ఇజ్జగిరి శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

## నాలా పెద్దది గా మార్చే పురుద్ధరణ పనులు చేపట్టాలి

**రవికుమార్ యాదవ్,**

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 28:**

విడియా కాలనీలో చేపడుతున్న నాలా పనుల వలన కాలనీ ప్రజలు రాబోయే రోజుల్లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కావున నాలా పనులను ఆపి ఎప్పటినుంచో ఉన్న నాలా ను పెద్దదిగా మార్చి పునరుద్ధరణ పనులను చేపట్టాలని కాలనీ వాసులు కోరగా ఎంపీ దృష్టికి తీసుకెళ్లి వారితో కలిసి పర్యటించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ




విడియా కాలనీ ప్రజలకి, అలాగే ఏ కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా నాలా పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకుందామని, సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి ఎంపీ , సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేసి అందరికి అభిప్రాయాలు సేకరించి అందరికీ ఆమోదయోగ్యం గా ఉండే విధంగా నాలా పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది, ఈ సమావేశంలో సమ్మెట ప్రసాద్, ఏం. వి రావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర రావు, సత్యనారాయణ, నరసింగరావు, రెడ్డి, శ్యాం రావు మరియు ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ “కాంతి కార్ “కు విప్లవ జోహార్లు

### -కట్టెకోల చిన్న నరసయ్య,- హేతువాద సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

సమాజంలో పేదలు ధనికులు అనే తారతమ్యం పోవాలని అందరూ సమంగా బ్రతకాలని దోపిడీ సమాజాన్ని సమూలంగా నిర్మించాలని అనే ఉన్నతమైన ఆశయంతో కామ్రేడ్ క్రాంతి కార్ విద్యార్థి దశ నుండి విప్లవ భావాల వైపు మొగ్గుచూపి ఆ దిశగా ప్రయాణం చేసి రాడికల్ విద్యార్థి సంఘంలో పనిచేశారు అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. విప్లవోద్యమంలో ఆయన చాలా కాలం పని చేసి కొంతకాలం అజ్ఞాతవాసంలోకి వెళ్లారు ఆ తర్వాత కాలంలో ఆ ఉద్యమాన్ని వదిలేసి హేతువాద ఉద్యమంలో పనిచేశారు. 1980 తర్వాత ఆయన హేతువాద ఉద్యమంలో చాలా చురుకుగా పాల్గొన్నారు కత్తి పద్మారావు నేతృత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు సమాజాన్ని పట్టిపీటిస్తున్న కులం మతం పోవాలని కుల మతాల కు అతీతంగా వివాహాలను ప్రోత్సహించి ఆ దిశగా ప్రయాణించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కత్తి పద్మారావు నేతృతంలో ఆయన పని చేశాడు ఆ తర్వాత కాలంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కూడా ఆయన పనిచేశారు.క్రాంతి కార్ నేతృత్వంలో నేను హేతువాద సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా పనిచేశాను. ఆ తర్వాత కాలంలో ఆరోగ్యం సహకరించకపోవడంతో క్రాంతికార్ ఖమ్మం వరకే పరిమితమై ఉద్యమాన్ని నడిపిస్తూ వచ్చాడు. ఎక్కడ వామపక్ష సమావేశాలు సభలు జరిగినప్పటికీ అక్కడ ప్రత్యక్షమై కమ్యూనిస్టు హేతువాదం భావజాలం గల పుస్తకాలను అమ్ముతూ ఉండేవారు. కామ్రేడ్ క్రాంతి కార్ ఈరోజు 27వ తేదీ సాయంత్రం అస్తమించటం హేతువాద ఉద్యమానికి తీరని లోటు అని నేను భావిస్తున్నాను కామ్రేడ్ క్రాంతికారుకు విప్లవ జోహార్ లు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

**“క్రాంతి కార్ “ఇకలేరు: ఎన్ తిరుమల్,రచయిత సామాజిక కార్యకర్త,జర్నలిస్ట్.**

హేతువాద ఉద్యమ ప్రముఖుడు , నిబద్ధత కలిగిన మనిషి డా.డామాబు లక్మయ్య ఏక్రాంతికార్ తీవ్రమైన అస్వస్థత తో ఖమ్మం లోని ఆరాధ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం చనిపోయారు.ఆయన భౌతిక కాయాన్ని లెనిన్ నగర్ లోని ఆయన స్వగృహంలో ఉంచారు.అంత్యక్రియలు గురువారం ఉదయంజరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.క్రాంతికార్ గా సుపరిచితులు అయిన ఆయన ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామ నివాసి,ఆయన జీవిత సహచరి చావా.ఝున్సిరాణి ప్రతిష్టాత్మక మైన యస్ఆర్ ఉబిజీయన్ ఆర్ కళాశాల లో అద్యాపకురాలిగా పనిచేశారు.ఆమెకూడా కాలం చేయడంతో క్రాంతి కార్ ఒంటరిగా మిగిలాడు.విద్యార్థిదశలోనే నక్సల్బరీ విప్లవోద్యమం వైపు ఆకర్షించబడ్డారు. ఆయన నక్సలైట్ ఉద్యమం లో కీలక వ్యక్తి.ఈయన1970దశకంలో ‘నక్సల్బరీ’ అనబడే మాసపత్రిక నడిపారు.లింపియావో గ్రూపు కు కొంత కాలం నాయకత్వం వహించారు.1972 లో విరసం ఏర్పాటు సందర్భంగా తొలిమహాసభ ఖమ్మం లోనే జరిగింది.దీనినిర్వాహణలో ప్రముఖ పాత్ర వహించారు.డా.కోవూర్ తో కలిసి 1980దశకంలో హేతువాద ఉద్యమ విస్తరణకు కృషి చేశారు.పుస్తకాలు అన్నా, పుస్తక పఠనం అన్నా చాలా ఇష్టం.ఆయన ఇల్లే ఓ గ్రంథాలయం గా నడిపారు.1983లో మహాకవి శ్రీశ్రీ తో జనతా అనబడే పుస్తకాలు షాపు ప్రారంభించి నడిపారు.హేతువాదం పత్రిక సంపాదకుడు గా సుదీర్ఘ కాలం పనిచేశారు.మూఢనమ్మకాలపై పోరాటం చేశారు.నిప్పులమీద నడక తదితర కార్యక్రమాలు తోపాటు అనేక హేతువాద సభలకు ఆయన ఆద్యుడు.ఖమ్మం లోనే ఆయన హోమియో డాక్టర్ గా ప్రాక్టీస్ చేశారు.ఆయన నియమ బద్ధమైన జీవితం గడిపారు.పలుపుస్తకాల రచయిత గాప్రసిద్ధుడు .మతాలకు, వాటిమౌఢ్యాలకువ్యతిరేకంగా పోరాడారు. ఆయనపలుమార్లు జైలు జీవితం సైతం గడిపారు.ఖమ్మంజిల్లాలో ఎక్కడ సభలు జరిగినా హేతువాద పుస్తకాలు ప్రదర్శనతో ఆయన ప్రత్యక్షం అయ్యేవారు. జిల్లాలో అభ్యుదయ వాదిగా, విప్లవోద్యమం తొలితరం నాయకుడు గా క్రాంతి కార్ తెలుగు ప్రజలకు సుపరిచితుడు.ఆయనకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారువిదేశాలలో డాక్టర్లు గాస్థిరపడ్డారు. రచయిత, హేతువాది, ఉద్యమకారులు క్రాంతికార్ కునివాళులు.ఆయనకుటుంబానికి, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన డైరీలోరాసుకోవడంతో దానిప్రకారం ఆయనపార్దేవదేహాన్ని వారి కుమారుడు కుమార్తెలు ఆయన పార్దేవ దేహాన్ని ఖమ్మం మమతా మెడికల్ కాలేజీకి అవయవ దానం చేశారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కొనసాగించమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పే ప్రతిపక్షాలకు చెంపపెట్టు

### బిజెపి చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు మహేష్ అన్నారు



**చిలుకూరు :-మే 28(మీడియా టుడే )**

రాష్ట్రంలో జూన్ 25 నుంచి స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ మొదలవుతుందని మండలంలోని బిఎల్ఏ 2 లు సిద్ధంగా వారి గ్రౌండ్ రిపోర్టును సిద్ధం చేసుకోవాలని, విదేశీ అక్రమ వలసదారుల దొంగ ఓట్లతో కనీసం డిపాజిట్లు అయినా దక్కించుకోవాలని ప్రతిపక్షాల ఆరాటపడుతున్నాయని మండల పార్టీ అధ్యక్షులు మహేష్ బేతవోలు బీఐఏ 2 ల సమీక్ష సమావేశంలో తెలిపారు సూర్యాపేట జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులుగా జిల్లా మొత్తం 51 మంది కార్యవర్గ సభ్యులు తీసుకోగా అత్యధికంగా చిలుకూరు మండలం నుండి 5 చోటు కల్పించడం ప్రజా సమస్యలపై మండల పార్టీ పోరాడుతున్న కష్టానికి ఫలితం అని అన్నారు ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన కట్టెకోల వెంకటమ్మ, బత్తిని శ్రీనివాస్, కోడారు సుదర్శన్, మోదుగు శ్రీనివాస్ రెడ్డి, రణబోతు వెంకటరెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపి మండల పార్టీ ఘనంగా సన్మానించింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ బొలిశెట్టి కృష్ణయ్య విచ్చేసినారు కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ తిప్పిరిశెట్టి బసవయ్య,మండల ప్రధాన కార్యదర్శి రామినేని నరసింహా వర్మ, కొండా శ్రీనివాస్, సీనియర్ నాయకులు రణబోతు పిచ్చి రెడ్డి, బేతు సోమచారి, గణపారపు నాగరాజు, పరశురాం, బాదే మల్లికార్జున్, కందరబోయిన సైదులు, బట్టు ఠాకూర్, బుల్లెపంగు కాశయ్య, సునావత్ నరేష్,బుడిగ వీరబాబు, పుట్టపాక నవీన్, అలవాల నాగ మల్లేష్, ఐతం రాజు, పుట్టపాక సిద్దు, సూరి, కట్టెకోల వెంకన్న, కార్తీక్, మీసాల మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు

## రహదారుల అనుసంధానమే గ్రామాల అభివృద్ధి :సర్పంచి బల్లూగ్గరి స్నేహ దుర్గయ్య


కోదాడ, మే 28 (మీడియా టుడే)-:



రహదారుల అనుసంధానమే గ్రామాల అభివృద్ధి రహదారులు ప్రజలకు అనుకూలంగా ఉన్నప్పుడే వారి వ్యాపారాలు, రాకపోకలు సజావుగా సాగుతాయని గ్రామ సర్పంచి బల్లూగ్గరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామానికి, కాపుగల్లు గ్రామానికి మధ్యలో గల అంతర్గంగా వాగుపై 1 కోటి 50 లక్షలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గణపవరం గ్రామ సర్పంచి బల్లూగ్గరి స్నేహ దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డిలు పాల్గొని భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్ద కాలం రెండు గ్రామాల కల స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో తీరనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పట్టుదలతో ఈ బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రిడ్జి సిఆర్ఆర్ 2024-25 నిధులతో ఎగ్జిక్యూటివ్ అండ్ చీఫ్ పిఆర్ఈడి హైదరాబాదు వారు నిధుల శాంక్షన్ తో బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే గణపవరం, కాపుగల్లు, సర్వేశ్వరాపురం, దొరకుంట, రెడ్లకుంట, కూచిపూడి, నల్లబండగూడెం, గ్రామాలకు ప్రజలు రాకపోకలు ఎంతో సులువుగా ఉంటుందని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే ఈ ప్రాంత రైతులకు వారి పంటలను మార్కెట్ కి పంపడానికి ఎంత సులువుగా ఉంటుందని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి సహకరించిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమాటి అనంతరామిరెడ్డి, ఉపసర్పంచి కోటేశ్వరరావు, మాజీ సర్పంచిలు తొండపు సతీష్, వి గురవయ్య, చిట్టా రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి సుమన్ రెడ్డి, గిరిధర్, మాధవరావు, దేవాలయ చైర్మన్ ఇర్ల వరహాల్ రెడ్డి, ఇర్ల శ్రీనివాసరెడ్డి. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని శ్రీను, జె నాగ ప్రసాద్, నాగేశ్వరరావు ధర్మకర్త కరుణాకర్ రెడ్డి, పోశం కృష్ణయ్య, పి శ్రీను, బొర్రా మధు,ఆదిరెడ్డి,ధనమూర్తి, కే వెంకటేశ్వర్లు, కాపుగల్లు వార్డు మెంబర్లు, గణపవరం వార్డు మెంబర్లు, రెండు గ్రామాల ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లాలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుక

### ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి




జోగులంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 28)

గద్వాల జిల్లా కేంద్రంలోని బక్రీద్ పండుగ సందర్భంగా గోనుపాడు గ్రామంలో గద్వాల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే ఈద్గా వద్ద మైనార్టీ సోదరులకు అలై బలై ఆలింగనాలు చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే నాయకులు కార్యకర్తలు ఇంటికి వెళ్లి బక్రీద్ సందర్భంగా వారు ఏర్పాటుచేసిన తేనేటి విందులో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరీ సోదరీ మణులకు బక్రీద్ పండగ త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు. తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకో వాలని అన్నారు.అల్లా ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గం ప్రజలు రైతులకు సకాలంలో వర్షాలు కురిసే సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అల్లాను కోరుకోవడం జరిగిందనారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్-మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు గడువు మే 31 వరకు పొడిగింపు

### అర్హులైన ఎస్సీ విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలి: జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (మీడియా టుడే)మే, 28:



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని పలు కళాశాలల్లో చదువుతున్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ, విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పోస్ట్-మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు గడువును మే 31 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి. వినోద్ కుమార్ తెలిపారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఉపకార వేతనాల కోసం ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులు నూతన రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, గతంలో అడ్మిషన్ పొంది చదువును కొనసాగిస్తున్న విద్యార్థులు రెన్యువల్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సూచించారు.అర్హులైన విద్యార్థులు టీజీ ఈ-పాస్ వెబ్‌సైట్ https://telanganaepass.cgg.gov.in/ ద్వారా దరఖాస్తులు సమర్పించుకోవాలని తెలిపారు. అలాగే కళాశాలల ప్రిన్సిపాళ్లు తమ కళాశాలల్లో చదువుతున్న అర్హులైన విద్యార్థులకు అవగాహన కల్పించి, దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయించేందుకు సహకరించాలని కోరారు.

# రాజకీయ బెదిరింపులకు భయపడం

### ED దాడులతో సిపిఎం నాయకత్వాన్ని బలహీనపరచలేరు

### CPM జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి




జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 28)

రాజకీయ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలను అడ్డుపెట్టుకొని సిపిఎం నాయకత్వాన్ని బలహీనపరచలేరని,సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లో కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ పై జుణ దాడులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.కేరళలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి,కాంగ్రెస్ కలయికతో కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరై విజయన్ పై చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలను అడ్డం పెట్టుకొని దాడులు చేయడం ప్రజాస్వామ్యాన్ని కించపరచడమేనని అన్నారు. రాష్ట్రానికి 15 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసి నీతివంతమైన ఆదర్శ వంతమైన పాలన అందించిన వ్యక్తిపై ఉద్దేశపూర్వకంగా అవమానపరచడానికి ఆయనతో పాటు కుటుంబ సభ్యులపై ఏకకాలంలో ఈడి దాడులు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.ఈడి చెబుతున్న ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ గురించి ఎటువంటి ప్రస్తావన లేకపోయినప్పటికీ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడులు సమర్థనీయం కాదని విమర్శించారు.ప్రస్తుత పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి లక్షల కోట్ల రూపాయల కుంభకోణం చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని అవినీతిపరులు అక్రమార్కులు బిజెపిలో చేరగానే పునీతులు అవుతున్నారని ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశం కోసం పోరాడుతున్న వారు మాత్రం బిజెపి వారి దృష్టిలో అవినీతిపరులవుతున్నారని విమర్శించారు.తమ రాజకీయ ప్రత్యర్థులైన అరవింద్ కేజ్రీవాల్, శిబు సోరేన్,మనీష్ సిసోడియా, వంటి వారిని ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక వారిపై కూడా అక్రమ కేసులు బనాయించి కక్ష సాధింపులకు దిగిందని విమర్శించారు.సమగ్ర విచారణ జరిగిన తర్వాత, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, కానీ కేవలం రాజకీయ ప్రతీకారంతో బిజెపి, కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రభుత్వం చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థల దుర్వినియోగాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.పినరయి విజయన్ కూతురుకు సంబంధించి నటువంటి కంపెనీ వ్యవహారంలో పినరై విజయన్ కు ఎలాంటి సంబంధం లేదని గతంలో కోర్టు తీర్పులు ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా బిజెపి కాంగ్రెస్ కలిసి ఈ దాడులు చేయించడం సరైనది కాదని అన్నారు.రాజకీయ వేధింపుల ద్వారా సిపిఎం నాయకత్వాన్ని అక్రమ కేసులలో ఇరికించడం ద్వారానో బలహీన పరచలేదని ప్రజా ఉద్యమాలు నిర్మించి లౌకిక ప్రజాస్వామ్య శక్తుల ద్వారా బలపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ,నాయకులు రంగన్న,రామకృష్ణ,అంజి, రామకృష్ణ,నరసింహ రామాంజనేయులు,అంజి,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో చివరి గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మై28

: ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో చివరి గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితెలిపారు.గురువారం పెద్దపల్లి ఐడిఓసీలో నిర్వహించిన యాసంగి ధాన్యం కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లు కలెక్టర్ రాహుల్ శర్మ, కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు గత ప్రభుత్వంతో పోలిస్తే 25 నుంచి 30 శాతం అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 8 లక్షల మంది రైతులకు రూ.11 వేల కోట్లు చెల్లించినట్లు స్పష్టం చేశారు . 15 నుంచి 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు.వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి కోతలు లేకుండా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు చేసి బాయిలర్ మిల్లులకు తరలిస్తామని రైతులు ఆందోళన పడొద్దని సూచించారు. మిల్లర్లకు ఏవైనా నష్టాలు వచ్చినా ప్రభుత్వం భరిస్తుందని, రైతులకు మాత్రం నష్టం జరగనివ్వమని పేర్కొన్నారు. రైతు పండించిన పంట నుండి చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వివరించారు. గతంలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లులు బకాయిలు, వడ్డీలు చెల్లిస్తే తిరిగి ధాన్యం కేటాయింపులు ఇస్తామని తెలిపారు. రాబోయే 4 నుంచి 5 రోజుల పాటు ఇసుక, సిమెంట్ రవాణా నిలిపివేసి వాహనాలను పూర్తిగా ధాన్యం రవాణాకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు .రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సుమారు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండగా, ఎఫ్‌సీఐ కేవలం 51 లక్షల మెట్రిక్ టన్నులకే పరిమితమైందన్నారు. ఎఫ్‌సీఐ కేటాయింపులకు మించి అదనంగా 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు.డిసెంబర్ 2023 తర్వాత కనీస మద్దతు ధర విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తూ రైతులకు ఇప్పటివరకు అదనంగా రూ.16,479 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం వర్షాల కారణంగా కేవలం 9 వేల



మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే తడిసిందని, ఆ ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.లిమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు" మాట్లాడుతూధాన్యం కొనుగోళ్ల కోసం ప్రత్యేక కార్యా చరణ ప్రణాళిక అమలు చేస్తున్నా మని తెలిపారు. అవసరమైతే అదనపు గోదాములు అద్దెకు తీసుకుంటామని చెప్పారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు సార్లు ధాన్యం కొనుగోళ్లు జరిగినప్పటికీ ఎక్కడా ఒక్క కిలో ధాన్యానికి కూడా తరుగు పేరుతో కోత విధించలేదన్నారు.జిల్లాలలో ఎక్కడైనా రైతుల నుంచి ఒక్క కేజీ ధాన్యం తరుగు తీసినట్లు తెలిసినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా మిల్లర్ల చేత రైతులకు పరిహారం ఇప్పిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు" మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి కూడా పెద్దఎత్తున ధాన్యం పెద్దపల్లికి వస్తోందని, అందుకు అనుగుణంగా రైస్ మిల్లులు కేటాయింపులు పెంచాలని కోరారు. రైతులను ఇబ్బంది పెట్టే మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. లిభూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ "మాట్లాడుతూయాసంగి సీజన్ లో లక్షా 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 185 కోనుగోలు కేంద్రాల ద్వారా 65 వేలు మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. భూపాలపల్లి జిల్లాకు సంబంధించి పెద్ద పల్లిలో 20 వేలు, వరంగల్ లో 20 వేల మెట్రిక్ టన్నులు, హన్మకొండ లో 10 వేల మెట్రిక్ టన్నులు మిల్లింగ్ కొరకు పౌరసరఫరాల శాఖ అలాట్మెంట్ చేసిందని తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో హార్వెస్టింగ్ కొన్ని ప్రాంతాలలో ఆలస్యంగా జరుగుతుందని, చాలా మండలాలలో ఇంకా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావాల్సి ఉందని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు 100 మట్టి, ఇసుక రవాణా వాహనాలను కూడా ధాన్యం కొనుగోళ్ల కోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో స్టోరేజీ ప్లేస్ తక్కువగా ఉన్నందున ఇతర జిల్లాల మిల్లులకు కూడా ట్యాగ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాలు అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబు రావు, డిఆర్డీఓ బాలకృష్ణ, మోటార్ ఇన్స్పెక్టర్ సుందర్ లాల్, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి సంబంధిత అధికారులు రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి

### సుమారు 110 కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు

మీడియా టుడే ఎర్రుపాలెం:

ప్రధాన రహదారులతో పాటు మారుమూల గ్రామాల అనుసంధానానికి ప్రాముఖ్యతనిస్తూ పలు బీటి రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కభూమి పూజలు చేశారు. మధిర నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎర్రుపాలెం మండలం లో ఉప ముఖ్యమంత్రి భట్టి విస్తృతంగా పర్యటించి, రహదారులు, విద్యుత్ సభ స్టేషన్లకు మరియు ఆలయ పునర్నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపనలు చేశారు. తక్కెళ్ళపాడు ఎర్రుపాలెం మీదుగా 4.50 కోట్లు బీటి రోడ్డు పనులకు ఇనగాల నుంచి సైదల్లిపురం వరకు 6.75 కోట్లు, ఇనగాల నుంచి సిద్ధినేనిగూడెం వరకు రూ.375 కోట్లు, ములుగుమాడు నుంచి నాగవరప్పాడు వరకు రూ. 3. 75 కోట్లు, ములుగుమాడు నుంచి సైదల్లిపురం వరకు రూ 3.75 కోట్లు బిటి రహదారుల నిర్మాణాలు, గోసవీడు (రామన్నపాలెం) రామకృష్ణాపురం వరకు రూ 2.80 కోట్లు, గోసవీడు రామన్నపాలెం నుంచి కట్లేరున్నది వరకు రూ.2 కోట్లు వీటి రోడ్లకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో అంతర్గత సిసి రోడ్లు కోసం ఉప ముఖ్యమంత్రి వారికి నిధులు కేటాయించారు.




ఈ క్రమంలోని సబ్ స్టేషన్ లకు మండలంలో విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు రెండు భారీ సభ స్టేషన్ లకు పునాది వేశారు. పెద్ద గోపవరం రూ. 94.54 కోట్ల అంచనా తో 132/3 కెవి సబ్ స్టేషన్ అదేవిధంగా జమలాపురం రూ 1.92 కోట్ల తో 133/11 కెవి సబ్ స్టేషన్ల ఏర్పాటుతో స్థానిక రైతులకు ,గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు కోతలు లేకుండా పరిపూర్ణంగా వెలుగులు విరాజల్లుతాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామానికి అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భట్టి ధీమా వ్యక్తం చేశారు. నిధుల కొరత లేకుండా పనులు వేగంగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్,సూడా చైర్మన్ పువాళ్ల దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, డి సి సి వైస్ ప్రెసిడెంట్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, గ్రామస్తులు విరివిగా పాల్గొన్నారు

## బహిరంగ చర్చకు మీరు సిద్ధమా..?

**అంటూ పోస్టర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముఖేష్ ఖన్నా..**

**2020 నుండి జరిగిన మున్సిపల్ అవినీతిపై చర్చిద్దాం... అంటూ ఆహ్వానం**

**శుక్రవారం ఉదయం 11 గంటలకు తహసిల్ చౌరస్తాకు రావాలని పిలుపు..**




**జగిత్యాల మీడియా టుడే– మే 28..**

గత కొన్ని రోజులుగా కేంద్రీయ విద్యాలయం పై కాంగ్రెస్ , బిజెపిల మధ్య రంజుకున్న రగడ చినీకు చినీకు గాలివానలా మారుతుంది..స్థానిక ఎమ్మెల్యే పై బిజెపి నాయకులు విమర్శలు గుప్పిస్తుంటే అందుకు ఎమ్మెల్యే మాత్రమే ఇప్పటివరకు స్పందించారు..కానీ ఈనెల 27వ తేదీన జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి ముఖేష్ ఖన్నా బిజెపి నాయకులపై ముఖ్యంగా ఎంపీ అరవింద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు..అందులో భాగంగా ఈరోజుబిజెపి నాయకులకు రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి ముఖేష్ ఖన్నా బహిరంగ సవాల్ విసిరారు..2020 లో మీరు చైర్పర్సన్ కావడానికి సహకరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై అవాకులు చివాకులు పేల్చుతున్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మీ హయాంలో జగిత్యాల మున్సిపాలిటీలో జరిగిన అవినీతిలో మీ హస్తం ఉందని మేము నిరూపిస్తాము .. దీనిపై మీరు బహిరంగ చర్చకు సిద్ధమా..ఈనెల 29వ తేదీన శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తా వద్ద చర్చకు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం అంటూ పోస్టర్లను విడుదల చేసి పట్టణంలోని ప్రధాన రహదారు లు వీటిని ప్రదర్శిస్తామని ముఖేష్ ఖన్నా వీడియో ద్వారా తెలియజేశారు..

## పుష్కరాలకు విచ్చేసిన భక్తుల కోసం దేవాలయం ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/కాళేశ్వర మీడియా టుడే మే 28**

పుష్కరాలకు విచ్చేసిన భక్తుల కోసం దేవాలయం ఆధ్వర్యంలో అన్నదాన సత్రంవద్ద ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.పుష్కర స్నానాల అనంతరం భక్తులు ఆహారసమస్యలుఎదుర్కొనకుండా ఉండేందుకు ప్రత్యేకంగా అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రతి రోజు భక్తులకు పరి శుభ్రమైన ఆహారాన్ని అందిస్తున్నారు. దేవస్థానం సిబ్బంది, వాలంటీర్లు సమన్వయంతో అన్నదానం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నదానంలో పరిశుభ్రత, నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని దేవస్థానం ఈఓ మహేష్ సూచించారు.సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తూ కాళేశ్వరం పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడుతోంది.

## బక్రీద్ పండుగ త్యాగం, ప్రేమ, సోదరభావానికి ప్రతీక బిఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 28(మీడియా టుడే)**

రామగుండం నియోజకవర్గం: బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం శారద నగర్, రామగుండం 4 ఇంక్లైన్ ఈద్గా లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు, వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ త్యాగం, ప్రేమ, సోదరభావానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొంటూ.. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, కాలనీల అభివృద్ధి వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగు తున్నాయని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**బిజెపి నేతల ఆరోపణ అవాస్తవం - పెద్దపెల్లి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్**



**మంథని, మే 28 (మీడియా టుడే)**

రాష్ట్రంలోని రైతులందరి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పెద్దపల్లి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్ స్పష్టం చేశారు. అలాగే రైతు భరోసా పర్యటన భాగంగా మంథనిలో పర్యటించిన బిజెపి నాయకులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై, కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా తమ ఉనికిని చాటు కోవడం కోసం బిజెపి నాయకులు చేసిన ఆరోపాలు అవాస్తవమన్నారు. మంథని నియోజకవర్గం తో పాటు రాష్ట్రంలోని రైతులందరి సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రైతుల కోసం ఎరువులు, విత్తనాలు, సాగు నీరు అందుబాటులో ఉంచు ఉంచుతూ ఆదుకుంటున్నారన్నారు. రైతు పండించిన పంటలకు మద్దతు ధర చెల్లించడంతోపాటు అదనంగా మరో 500 బోనస్ చెల్లిస్తూ రైతులను ఆదుకుంటున్నారన్నారు. ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో కురిసే అకాల వర్షాలతో తడిసిన ,రంగు మారిన ధాన్యాన్ని సైతం తమ ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసి ఆదుకుంటామని ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించిన విషయం బిజెపి నాయకులకు తెలియకపోవడం విచారకరమన్నారు. రైతులకు అందుబాటులో గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలను కల్పించిందన్నారు. అక్కడక్కడ ఉన్న చిన్న సమస్యలను భూతద్దంలో పెట్టి చూపడం సరి కాదని అన్నారు. బిజెపి నాయకులు ఎన్నడు రైతుల పక్షాన నిలబడి మాట్లాడింది కానీ వారిని ఆదుకున్న తీరు కానీ చరిత్రలో లేదన్నారు. ఇప్పటికైనా రాజకీయ లబ్ధి కోసం బిజెపి నేతలు తమ ప్రభుత్వాన్ని బదనాం చేయడం మానుకోవాలన్నారు.

# వట్టిపల్లిలో ఘనంగా బక్రీద్ వేడుకలు

**ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు**

**జగదేవ్ పూర్ ,మే 28 (మీడియా టుడే)**



జగదేవ్ పూర్ మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ (ఈద్-అల్-అధా) వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం గ్రామంలోని ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి స్థానిక మసీదుకు తరలివెళ్లారు. మత పెద్దల ఆధ్వర్యంలో సామూహిక నమాజ్ ఆచరించి, దేశంలో శాంతిసౌభాగ్యాలు వర్ధిల్లాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు (దువా) చేశారు.నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం ఇస్లాం సాంప్రదాయం ప్రకారం శాస్త్రోక్తంగా ఖుర్బానీ ఇచ్చి, ఆ మాంసాన్ని పేదలకు, బంధుమిత్రులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ మహమ్మద్ రుక్నుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ అజీముద్దీన్, సెక్రటరీ జానీ మియా, జనరల్ సెక్రెటరీ మునీరుద్దీన్, క్యాషియర్ ఇక్బాల్, సాయి వెల్లి, సాహెబ్ అలీ, చాంద్ పాషా, ఖాజా, బషీర్, ఖాసీం, షాదక్, ఖలీల్, షాదుల్లా తదితర ముస్లిం సోదరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**- టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రామెల శ్రవణ్ కుమార్**

**ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన టీడీపీ శ్రేణులు**

**ఉప్పల్, మే 28 (మీడియా టుడే ప్రతినిధి):**




తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా బోడుప్పల్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళు లర్పించారు.బోడుప్పల్ టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రామెల శ్రవణ్ కుమార్ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ప్రజా సంక్షేమ పాలనకు ఆయన ఆదర్శమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కార్యదర్శి వాసునూరి సన్నీ, బద్దుల గాలయ్య, వీరమల్ల వెంకటేష్, శ్రీకాంత్, వినయ్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నందమూరి తారక రామారావు సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

## కరీంనగర్‌లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**-డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 48 నమోదు**

**- సీపీ గౌష్ ఆలం**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 28 :**



బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణ కోసం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ముమ్మర నాఖాబంది, వాహనాల తనిఖీలు నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన ఈ తనిఖీలను పోలీస్ కమిషనర్ సీపీ గౌష్ ఆలం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు.ఈ ప్రత్యేక తనిఖీల వివరాలు:?మొత్తం తనిఖీ చేసిన వాహనాలు: 1,479?డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు: 48 మందిపై కేసులు నమోదు చేసి, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.?నంబర్ ప్లేట్ లేని వాహనాలు: నంబర్ ప్లేట్ సరిగ్గా లేని 60 వాహనాలను గుర్తించారు. ?చలానాలు: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను 115 చలానాలు విధించారు. ?ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని, తనిఖీలకు నగర ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం కోరారు.

# మల్లంపల్లి మండలంలో ఇంటిగ్రేటెడ్ భవనం నిర్మాణం చేపట్టాలి

**మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు**

**ములుగు, మే 28(మీడియా టుడే )**



మల్లంపల్లి మండలం ఏర్పడి చాలా కాలం గడిచినా ఇప్పటివరకు మండల కార్యాలయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాకపోవడం బాధాకరమని మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు అన్నారు.కార్యాలయాల ఏర్పాటులో ఆలస్యం జరిగినా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని శాశ్వత నిర్మాణాల విషయంలో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ఆలోచించడం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. తాత్కాలిక ఏర్పాట్ల కంటే ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం కలిగించే విధంగా ఇంటిగ్రేటెడ్ భవనం నిర్మించి అన్ని ముఖ్యమైన శాఖలను ఒకేచోట ఏర్పాటు చేయాలని కోరారు.ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్‌లోనే శాశ్వత నిర్మాణాలు చేపడితే మండల అభివృద్ధికి కొత్త పుంతలు తొక్కే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందడంతో పాటు సమయం, ఖర్చు కూడా తగ్గుతాయని అన్నారు. అధికారులు ఒకేచోట పనిచేయడం వల్ల పరిపాలనలో సమన్వయం పెరిగి అభివృద్ధి వేగవంతమవుతుందని అభిప్రాయపడ్డారు.మల్లంపల్లి మండల ప్రజల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయ భవనం నిర్మాణానికి చర్యలు ప్రారంభించాలని గోల్కొండ రాజు డిమాండ్ చేశారు.

# చిల్కానగర్‌లో ఘనంగా బక్రీదు ప్రార్థనలు

**- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**



**ఉప్పల్, మే 28 (మీడియా టుడే ప్రతినిధి):**

బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు బక్రీదు శుభాకాంక్షలు తెలిపారు.త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీదు పండుగను ముస్లిం సోదర సోదరీమణులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. అల్లా ఆశీస్సులు డివిజన్ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షుడు హనీఫ్, ఖబరస్థాన్ కమిటీ అధ్యక్షుడు అబ్బో, కమిటీ సభ్యులు అల్తాఫ్, ఇమాం, మహమూద్, షఫీ, గౌస్, భాషా, మహమ్మద్, బాబా పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, జల్లి మోహన్, బాణాల నారాయణరెడ్డి, అశోక్ చారి, రవీందర్ గౌడ్‌తో పాటు పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

**ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**- హౌసింగ్ బోర్డు డివిజన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు**



**ఉప్పల్, మే 28 (మీడియా టుడే ప్రతినిధి):** నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత నందమూరి తారక రామారావు రాజకీయాలతో పాటు సినీరంగంలో కూడా చెరగని ముద్ర వేశారని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహానుభావుడైన ఎన్టీఆర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజ సేవ, ప్రజా సంక్షేమం పట్ల ఎన్టీఆర్ చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేగాం గ్రామంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

**భైంసా మే 28 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



దేగాం గ్రామంలో ఎస్సీ కాలనీ లో ప్రమాదకరంగా మారిన 26 కేవీ గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ విద్యుత్ స్తంభానికి కొన్ని సంవత్సరాలు నుంచి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఒక పక్కకు వంగిపోయి ఉండడంతో విద్యుత్ తీగలు అక్కడ నివాసం ఉంటున్న ఇండ్లలపై ఎప్పుడూ పడుతుందో తెలియని పరిస్థితి ఉందని ప్రజలకు ప్రాణాలకే ప్రమాదం ఉందని అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు అంటున్నారు. కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సరి చేయాలని విద్యుత్ అధికారులకు వేడుకుంటున్నారు.

## అనంతగిరిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**అనంతగిరి ఏప్రిల్ 28 మీడియా టుడే-:**



మాజీ ముఖ్యమంత్రి,నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చాపల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు జొన్నలగడ రంగారావు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు చేసిన సేవలను స్మరించుకున్నారు.

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాద్రి పృథ్వీరాజ్

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 28 :**



త్యాగానికి, భక్తికి, సోదరభావానికి ప్రతీకగా జరుపుకునే పవిత్రమైన బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని మురాద్ అలీ షా దర్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో బీఆర్ఎస్ నాయకులు, ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, వారికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ప్రేమ, ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందాలని ఆకాంక్షించారు. బక్రీద్ పండుగ అనేది త్యాగం, మానవత్వం, దైవభక్తికి నిదర్శనం అని పేర్కొన్న పృథ్వీరాజ్ అన్నారు. అన్ని మతాలు శాంతి, ప్రేమ, సోదరభావాన్నే బోధిస్తాయని తెలిపారు. ప్రజలంతా కలిసిమెలిసి సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి, బాయికాడి విజయ్, శ్రీధర్ చారి, ధనరాజ్ గౌడ్, గుండమోల్ల రాజు, వీరారెడ్డి , ముస్లిం సోదరులు, వివిధ నాయకులు పాల్గొన్నారు.


## 24 గంటల్లో దొంగతనం కేసు ఛేదన

**ఇద్దరు మహిళా నిందితుల అరెస్ట్ - బంగారు ఆభరణాల స్వాధీనం**



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 28**

మెదక్ జిల్లా రామాయంపేట బస్ స్టేషన్‌లో బుధవారం జరిగిన దొంగతనం కేసును రామాయంపేట పోలీసులు 24 గంటల వ్యవధిలోనే ఛేదించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరు మహిళా నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. చోరీకి గురైన 4.9 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రామాయంపేట సీఐ సైదా నాయక్ మాట్లాడుతూ, కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా గుల్బర్గా ప్రాంతానికి చెందిన శ్వేత కాలే (23), శిల్పా వేలు (20)లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను త్వరితగతిన పట్టుకున్న ఎస్ఐ బాలరాజు మరియు పోలీసు సిబ్బందిని సీఐ అభినందించారు.



# రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి - ఎస్కే ఆధ్వర్యంలో ప్రతుల దగ్ధం**




**కోదాడ, మే 28 (మీడియా టుడే)-:**

12 సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా ఆరుగాలం పంట పండించిన రైతుకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య,, రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కోదాడ పట్టణం రంగా థియేటర్ చౌరస్తాలో ఎస్కేయం ఆధ్వర్యంలో రైతు వ్యతిరేక చట్టాల ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 సంవత్సరాల క్రితం బిజెపి అధికారంలోకి రాకముందు స్వామినాథ సిఫారసులను అనుసరించి సమగ్ర వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుల ప్రతిపాదన కనీస మద్దతు ధరను నిర్ణయించేందుక మా ప్రభుత్వం పని చేస్తుందని వాగ్దానం చేసి ఆ వాగ్దానాన్ని నేటికీ అమలు చేయకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వం వరి మొక్కజొన్న పత్తి కంది లాంటి పంటలకు ఏ సీజన్లో కూడా కొనుగోలు కేంద్రాలను సకాలంలో తెరిచింది లేదని, రైతులు ఎమ్మెస్ పి కంటే తక్కువ ధరకు కమిషన్ ఏజెంట్లకు అమ్ముకొని నష్టపోతున్న ఈ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వ్యవసాయం చేసి రైతులు వ్యవసాయ కూలీలు రోజుకు సుమారుణం 173 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి గురించి పట్టించుకునేవారు కరువయ్యారని వారన్నారు. 12 సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా ద్రోహ పాలనను రైతాంగం గుర్తించి పోరాటాల కు సన్నద్ధం కావాలని అమెరికా సామ్రాజ్యవాదానికి డబ్ల్యుటివో విధానాలకు లొంగిపోయన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎస్కేఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలు చేపట్టాలని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి, బొల్లు ప్రసాద్, ఒక్క వంతుల నరసింహారావు ,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, ఉదయగిరి, జంగాపల్లి శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాలలో కనివిని ఎరగని స్థాయిలో

# భక్తజనం త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/కాళేశ్వరం మీడియా టుడే మే 28**

సరస్వతి అంత్య పుష్కరాలతో కాళేశ్వరం సరికొత్త కాంతులీనుతోంది. కనీవిని ఎరగని స్థాయిలో భక్త జనం త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. శతాబ్దాలుగా సరస్వతి నదికి పుష్కరాలుజరుపుకునే ఆనవాయితీకొనసాగుతున్నా అధికారికంగా మాత్రం సంవత్సరం మే నెలలో సరస్వతి పుష్కరాలు జరుపుకోవడం తొలిసారి. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం సరస్వతి అంత్య పుష్కరాలను ఘనంగా నిర్వహించాలని అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఘనంగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఉత్తరాదిన ఉన్న ప్రయాగరాజ్ వద్ద మాత్రమే పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రాదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కాళేశ్వరంలో మొదలుపెట్టింది. దీంతో దేశంలో రెండో చోట సరస్వతి నది పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రాదాయానికి రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో శ్రీకారం చుట్టింది. ఈ సంవత్సరం మే 21న కాళేశ్వరంలో ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాల్లో పవిత్ర పుణ్య స్నానాలు ఆచరించేందుకు దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్నారు. పుష్కర స్నానాలకు రోజు రోజుకు భక్తుల సంఖ్య రెట్టింపు అవుతోంది. దీంతో కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం అంతా భక్తులతో కిక్కిరిసిపోతోంది. వేకువ జాము నుండి మొదలు రాత్రి వరకూ నదీ తీరం భక్తుల రాకతో సరికొత్త శోభను సంతరించుకుంది. ఓ వైపున కుటుంబ సభ్యులతో కలిసి పుణ్య స్నానాలు, మరో వైపున త్రివేణి సంగమానికి చీరె, సారె సమర్పించడం, నీటి పక్కన సైకత లింగాలకు ప్రత్యేక పూజలు, వేద పండితుల మంత్రోచ్చారణలతో కాళేశ్వరంలోని త్రివేణి సంగమం ఆధ్యాత్మికశోభను సంతరించుకుంది. నది తీరంలో పూర్వీకులను స్మరించుకుంటూ భక్తులు పిత్రు తర్పణాలు చేస్తున్నారు. సాధారణంగా తమ కుంటుంబ సభ్యులు చనిపోయిన రోజున అమశ్రాద్ధం నిర్వహించే తంతు కొనసాగిస్తుంటారు కానీ పుష్కర నది తీరంలో తీర్థవిధి నిర్వహించు కునేందుకు ఎక్కువ ప్రాధాన్యత భారతీయ సాంప్రాదాయం ఇస్తుంటుంది. ఏటా తమ కుటుంబ సభ్యులకు తిథి కార్యం చేసినప్పుడు మూడు తరాలను తమ గోత్రీకులతో పాటు, చనిపోయిన బంధువులు, స్నేహితులను కూడా స్మరిస్తూ వారి పేరిట పిండ ప్రధానం చేయడం అత్యంత శ్రేయస్కరంగా భావిస్తుంటారు. ఇలాంటి ప్రతి అంశానికి ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి, సాంప్రాదాయలను పాటించేందుకు త్రివేణి సంగమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తుతున్నారు. మే 21వ తేదీన ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాలు జూన్ 1వ తేదీతో ముగియనున్నాయి. సరస్వతి అంత్య పుష్కరాలు 8వ రోజున కాళేశ్వరానికి భక్తుల సంఖ్య మరింత ఎక్కువగా పెరిగింది. ఇకపోతే సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరంలో అత్యంత హైలెట్ గా నిలుస్తోంది త్రివేణి సంగమంలో నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి, భాషా సాంస్కృతిక, సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు హైలెట్ గా నిలుస్తున్నాయి. నదీ హారతి కార్యక్రమం నిర్వహించేందుకు ప్రతి రోజు కాశీలో నది హారతి నిర్వహించే పండితులతో నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు రాత్రి త్రివేణి సంగమ తీరాన భారీ సెట్టింగ్స్, విద్యుత్తు వెలుగుల మధ్య నిర్వహిస్తున్న హారతి భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రతి రోజు జరిగే సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. ఈ హారతి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించలేని భక్తులు ఎక్కడి నుండైనా టీవీలు, సెల్ ఫోన్స్ ద్వారా ప్రత్యక్షంగా తిలకించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రతి రోజు ప్రముఖులతో భక్తులు కూడా నది హారతి, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతి రోజు రాత్రి 45 నిమిషాలకు పైగా నిర్వహించే హారతి కార్యక్రమాన్ని వీక్షించి భక్తులు స్వస్థలాలకు తిరుగు ప్రయాణం అవుతున్నారు. ఇంకా 4 రోజులు మాత్రమే సరస్వతి అంత్య పుష్కరాలు జరుగనున్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. యముడు, శివుడుప్రతి రోజు కాళేశ్వరం త్రివేణి సంగమంలో నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం నిర్వహించే కాశీ పండితులు గురువారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి సన్నిధిలో కర్పూర హారతి అంటూ కార్యక్రమం నిర్వహించారు. గర్భాలయంలోనిర్వహించిన ఈ కార్యక్రమంతో కాళేశ్వరం ఆలయ ప్రాంగణమంతా హర హర మహాదేవ శంభో శంకర స్వామి స్మరణతో మారు మ్రోగింది. స్వామి దర్శనానికి క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులు కర్పూర హారతి కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో వీక్షించి మంత్రముగ్ధులయ్యారు.

# మందమర్రిలో ఘనంగా ఎన్టీఆర్ 103 జయంతి వేడుకలు

**మందమర్రి వర్చ్యువల్ మహానాడు విజయవంతం - పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్**



**మందమర్రి / మీడియా టుడే,మే 28 2026:**

ఈ నెల 27,28 తేదీలలో జరిగిన వర్చ్యువల్ మహానాడుకి 500 మంది కార్యాకర్తలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. మందమరి కమ్యూనిటీ హాల్ లో మహా నాయకుడు ఎన్టీఆర్ 103వ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు .మహానాడు ను పురస్కరించుకొని ఈ రోజు వె వర్చువల్ మహానాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదటగా తెలుగుదేశం పార్టీ జెండా ను ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తరువాత మహానాడు ను వీక్షించారు. ఈ సందర్బంగా పెద్దపల్లి పార్లమెంట్ టిడిపి కన్వీనర్ సంజయ్ మాట్లాడుతూ మహానాడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పండుగ అని కాని ఈ సారి నెల్లూరు లో తల పెట్టిన మహానాడు పొదుపు చర్యలో భాగంగా నెల్లూరు లో ని మహానాడు కాన్సిల్ చేసి రాష్టం నలుమూలల నాయకులు కార్యకర్తలు విక్షేంచే విధంగా ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో వాసలా సంపత్,పెద్దపల్లి సత్యనారాయణ, రాష్ట్పాల్గొన్నారూ. ఎండి. శారీఫా రాష్ట్ర నాయకుడు ఉమా మహేష్, వర్ రావు,అక్కపాక తిరుపతి,ఉప్పునిటీ రామకృష్ణ, తలారి రాజు,కారం రాజు,జూపక సంధ్య, సుగుణక్క సామ కవిత, కోలా కిషన్,కోడి వారి కవిత,చిటకెలా రాయాలింగు,మామిడాల భాగ్య,రజిత కల అమ్మ, పార్వతి అమ్మ తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 103వ జయంతి

**ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో 26వ సారి బ్లడ్ డొనేట్ చేసిన**

**చిలుక నగర్ టిడిపి సీనియర్ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి**



**ఉప్పల్, మే 28, మీడియా టుడే ప్రతినిధి:**
ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వయవస్థాపకులు అధ్యక్షులు నట రత్న నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా ఎన్.టి.ఆర్ ట్రస్ట్ భవన్ లో రక్తా దాన శిబిరం లో ఉప్పల్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి 26వ సారి రక్తధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి 26 సార్లు రక్తదానం చేసినందుకు అభినందనలు తెలిపారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తాళి కోట హరికృష్ణ టి,జి,కే,మూర్తి కూతడి నరసింహ " సంధ్యపోగు రాజశేఖర్ సాయి నాగార్జున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కాస్లాపూర్ యాదగిరి తల్లి లక్ష్మీ అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 28**



జప్తి శివనూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాస్లాపూర్ యాదగిరి తల్లి ఏషబోయిన లక్ష్మీ అంత్యక్రియల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీ గారికి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరివెంట శంకరంపేట మరియు నార్సింగ్ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, కుమ్మరి బాబు, నార్సింగ్ మండల మాజీ జడ్పీటీసీ కృష్ణారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కోల్కురి లక్ష్మారెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, సర్పంచ్‌లు సంతోష, గొండస్వామి, ఇమ్మడి నరేష్, మాజీ సర్పంచ్‌లు పూలపల్లి యాదగిరి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, దయానంద్ యాదవ్, మండల నాయకులు పడాల శ్రీనివాస్, ఏమా వెంకటేశం, వడ్డెర సిద్దిరాములు, మహేష్ గౌడ్, అంజయ్య, నర్సింగరావు, యూత్ సభ్యులు సురేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

## ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 28, 2026:**
ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ ప్రాంతంలో గల మునీందర్ ఒ బ్రోస్ ఫర్టిలైజర్స్ గోదాంను అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాకు చెందిన ధాన్యం నిల్వ చేసేందుకు గోదాము కేటాయించడం జరిగిందని, ధాన్యం దిగుమతి వేగంగా నిర్వహించాలని, అవసరమైన మేరకు హమాలి సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలుగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే నెల 7వ తేదీ నుండి వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున, ఈలోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జొన్న రైతుల ఆవేదన

**కొనుగోలు కేంద్రాల వద్ద రాత్రింబవళ్లు రైతుల పడిగాపులు**

**టోకెన్ల జాప్యంతో ఆగ్రహం.. రోడ్డుపై రైతుల ధర్నా**

**పట్టించుకోని అధికారులు.. దళారులకే ప్రాధాన్యం ఆరోపణలు**

**నారాయణఖేడ్, మే 28:**
రైతులు కష్టపడి పండించిన జొన్నలను విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. మనూరు మండలంలోని పీఏసీఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రంలో టోకెన్ల జారీ ఆలస్యం కావడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పంటను అమ్ముకునేందుకు రైతులు రాత్రింబవళ్లు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నప్పటికీ అధికారులు సరైన స్పందన ఇవ్వడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా టోకెన్లు రైతులకు కాకుండా దళారులకు ఇస్తున్నారని రైతులు మండిపడ్డారు. దీంతో ఆగ్రహించిన రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మూడు నెలల పాటు శ్రమించి, భారీగా పెట్టుబడులు పెట్టి పండించిన జొన్నలను అమ్ముకునేందుకు వచ్చినా కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని, తాగునీరు, టెంట్ వంటి వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కొంతమంది రైతుల నుంచి



మామూళ్లు తీసుకుని మాత్రమే జొన్నలను కొనుగోలు చేస్తున్నారని, సాధారణ రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమస్యలపై అధికారులను ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారని రైతులు వాపోయారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతుల వద్ద ఉన్న జొన్నలను వెంటనే కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన సదస్సు

**అందరి సహకారంతో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి**

**జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత**



**ములుగు జిల్లా మే28(మీడియా టుడే)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లాలోని ఎస్.ఎస్ తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం ఒ వాజేడు మండలాలకు చెందిన వివాహాలు నిర్వహించే పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులకు బాల్య వివాహ నిరోధక చట్టం - 2006పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అవగాహన కార్యక్రమం శుక్రవారం, తేదీ 29.05.2026న ఉదయం 10 గంటలకు ఏటూరునాగారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఎస్.ఎస్ తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం ఒ వాజేడు మండలాలకు చెందిన వివిధ మతాల మత పెద్దలు, వివాహాలు నిర్వహించే వ్యక్తులు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులు తదితరులు తప్పనిసరిగా ఈ అవగాహన సదస్సులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక,ఆరోగ్యపరమైన ప్రభావాలపై పూర్తి అవగాహన పొందడంతో పాటు ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా సంక్షేమ అధికారిణి ప్రకటనలో కోరారు.

## అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం

**రైతులు నష్టపోకుండా ప్రత్యేక చర్యలు. - కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా ధాన్యం సేకరణ.**

**రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం. - జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు.**

**ములుగు జిల్లా మే28(మీడియా టుడే)**
అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ధాన్యం తడిసిన పరిస్థితులు నెలకొన్నప్పటికీ రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వేగంగా కొనుగోళ్లు నిర్వహిస్తోందని తెలిపారు. ములుగు జిల్లాలో ఇప్పటివరకు ఎక్కడా అకాల వర్షాల ప్రభావంతో ధాన్యం తడిసిన పరిస్థితులు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. అనుకోని పరిస్థితుల వర్షాలతో ధాన్యం తడిసినా, నిబంధనల ప్రకారం పరిశీలించి కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కూడా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పరిశీలించి కొనుగోలు చేయడం ద్వారా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం రైతులకు అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 76 వేల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యం కొనుగోలు చేయగా, రైతుల ఖాతాల్లో కనీస మద్దతు ధర కింద రూ. 141 కోట్ల పైగా జమ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా 9 వేల కు పైగా రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా తగిన



రక్షణ చర్యలు చేపడుతోందన్నారు. అవసరమైన చోట టార్పాలిన్లు, నిల్వ సదుపాయాలు, వేగవంతమైన రవాణా ఏర్పాట్లు కల్పిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు .ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించిన అన్ని ఏజెన్సీలు, సంబంధిత శాఖల అధికారులు, డీఆర్‌డీఓలు, డీసీఓలు, జీసీసీ ప్రతినిధులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వర్షాలు వచ్చే పరిస్థితుల్లో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యానికి వర్షం వల్ల ఎలాంటి నష్టం కలగకుండా అవసరమైన చోట టార్పాలిన్లతో కప్పి భద్రపరచాలని సూచించినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ రైతుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రైతులు సమీప కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ధాన్యం కొనుగోలులో సమస్యలు, సందేహాల పరిష్కారం కోసం జిల్లా సివిల్ సప్లయ్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్/కంట్రోల్ రూం నంబర్ 9347416178 ను సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 28, 2026:**
ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయబడి కేటాయించబడిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం రామారావుపేట లోని సుముఖ గోదాము, హాజీపూర్ మండలంలోని గాయత్రి రైస్ మిల్లును అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలును చేపట్టడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతిని వేగవంతంగా చేపట్టాలని, రోజుకి కనీసం 40 నుంచి 50 లారీల ధాన్యం దిగుమతిని చేయాలని తెలిపారు. ధాన్యం దిగుమతికి సరిపడా హమాలీలను సమకూర్చడం జరిగిందని, దిగుమతి త్వరితగతిన పూర్తి చేసి ఈ నెలాఖరులోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన విద్య రంగాల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఖండించిన ఏఐవైఎఫ్

## ఉద్యోగాలు, విద్య, భవిష్యత్తు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరిక



**భువనగిరి, మే 28 (మీడియా టుడే ప్రతినిధి):**
దేశ భవిష్యత్తు అయిన యువతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తీవ్రంగా విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా సమితి సమావేశం భువనగిరిలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి యువతను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఉద్యోగ అవకాశాలను కుదిస్తున్నారని ఆరోపించారు. రైల్వేలు, బ్యాంకులు, రక్షణ, విద్యుత్ రంగాల్లో ఖాళీలను భర్తీ చేయకుండా కాంట్రాక్ట్ విధానాన్ని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీలు, నియామకాలలో జాప్యం, పరీక్షల రద్దులతో యువతలో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. విద్యారంగంలో నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తూ, పేద మరియు మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమి, ఫీజుల పెంపు వంటి సమస్యలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యువజన, విద్య సమస్యల పరిష్కారంలో స్పష్టమైన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేయాలని, ప్రశ్నపత్రాల లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ విద్యాసంస్థలకు తగిన నిధులు కేటాయించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించాలని, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేయాలని కోరారు. ఈ సందర్భంగా యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ భృతి, ఉద్యోగ నియామకాలు, విద్యార్థి హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లో యువత తీవ్ర అసంతృప్తితో ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ ఆ దిశగా సరైన ప్రణాళికలు కనిపించడం లేదన్నారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, జిల్లా సమితి సభ్యులు నర్సింహాచారి, ఆనంతుల నర్సింహా, కంబాల రాజు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చల్వాయిలో రూ. 5 లక్షల తో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

**ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మే28( మీడియా టుడే)**
ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు, రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి సాంప్రదాయబద్ధంగా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉందన్నారు. మంత్రి సీతక్క ప్రత్యేక సహకారంతో ములుగు జిల్లాలోని ప్రతి పల్లెలోనూ మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామాల ప్రగతికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాష్, గ్రామ



సర్పంచ్ మేకల రాధా సుదర్శన్, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ కుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి చిక్కుల వెంకటేష్, వార్డు సభ్యులు మహేష్, పార్టీ ముఖ్య నాయకులు విజయ్ యాదవ్, యూత్ నాయకులు ప్రభు, గూడెపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కర్పూర హారతి కాశీ పండితులు వేద మంత్రోచ్ఛారణలమధ్య

# ఆలయ ప్రాంగణం భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణం మార్మోగింది

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/కాళేశ్వరం మీడియా టుడే మే 28:**
సరస్వతి అంత్య పుష్కరాలు గురువారం కాళేశ్వరంలోని ప్రసిద్ధ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో కాశీ నుండి విచ్చేసిన పండితులచే కర్పూర హారతి అంటూ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కాశీ పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి కర్పూర గౌర హారతి అంటూ సమర్పించగా, ఆలయ ప్రాంగణం భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ హారతి కార్యక్రమం భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. వేదఘోషలు, మంగళ వాయిద్యాల మధ్య జరిగిన ఈ పూజా కార్యక్రమాన్ని వీక్షించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతూ పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ కార్యక్రమానికి ఆలయ అధికారులు, అర్చకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై



స్వామివారి దర్శనం పొందారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, శ్రద్ధతో కూడిన క్యూలైన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలను ఆలయ అధికారులుసమర్థవంతంగా కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ, భక్తులు క్రమశిక్షణతో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని సూచించారు. భక్తులు శాంతి భద్రతలను పాటిస్తూ పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా కాళేశ్వర క్షేత్రం ఆధ్యాత్మిక వైభవం మరింత వెలుగొందిందని, భక్తులలో భక్తి భావం మరింత పెంపొందిందని అధికారులు పేర్కొన్నారు. అనంతరం పూజారులు ఫనీంద్ర శర్మ కాశీ పండితులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

# ఏటూరునాగారంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## లబ్ధిదారులకు అండగా ప్రభుత్వం మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం మే28(మీడియా టుడే)**
ఏటూరునాగారం మండలంలోని పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎమ్ఆర్ఎఫ్) చెక్కులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) గారు గురువారం పంపిణీ చేశారు. అనారోగ్య కారణాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు ఈ సహాయం ఎంతో ఆసరాగా నిలుస్తుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆమె హామీ ఇచ్చారు. ముఖ్య అతిథులు మరియు నాయకుల హాజరుఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క గారితో పాటు ములుగు జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పైడాకుల అశోక్ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుభానోత్ రవిచందర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌రేగ కల్యాణి ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌జిల్లా మరియు మండల స్థాయి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుచెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి మరియు ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రి సీతక్క గారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# సరస్వతి పుష్కర స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

## నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి/కాళేశ్వరం మీడియా టుడే మే 28**
జిల్లాలో మహాదేవ పూర్ మండలంలోని కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గురువారం





పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ధర్మకర్తలు, అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్ మోహన్ శర్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ పరంగా ఆయనకు శాలువతో సత్కరించి ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# మహా కుంభాభిషేకం గోడపత్రికను ఆవిష్కరించిన ఉపముఖ్యమంత్రి భట్టి

## మహా కుంభాభిషేకునకు ఆహ్వానం పలికిన ఆలయ ఈవో



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు 29 - 6- 2026 నుండి 3- 7- 2026 వరకు మహా కుంభాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్తు ప్రణాళిక శాఖ మంత్రి భట్టివిక్రమార్క చేతుల మీదుగా మహా కుంభాభిషేకం గోడపత్రికను దేవస్థానం ఆలయం ఈవో కొత్తూరు జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. వారికి స్వామి వారి శేష వస్త్రములు ప్రసాదములు అందించి జరగనున్న మహాకుంభాభిషేకమునకు ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సహాయ కమిషనర్ ఎం వీరాస్వామి, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ దేవశర్మ ,ఖమ్మం జిల్లా దేవాదాయ శాఖ పరిశీలకులు ఆర్ సమత ,ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్

## - రామాపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు

**చిలుకూరు :-, మే 28 (మీడియా టుడే ప్రతినిధి):**



నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా రామాపురం పరిధిలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు కార్యకర్తలు హాజరైన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత నందమూరి తారక రామారావు రాజకీయాలతో పాటు సినీరంగంలో కూడా చెరగని ముద్ర వేశారని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహానుభావుడైన ఎన్టీఆర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజ సేవ, ప్రజా సంక్షేమం పట్ల ఎన్టీఆర్ చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు అయిన వేమూరి సతీష్,దూదిపాల. వెంకటేష్,మీసాల కిషోర్,వేముల అశోక్,ఆళ్లగడప మహేష్,మాచర్ల శ్రీను,గోపతి సత్యమయ్య, మాచర్ల కిట్టు,వేమూరి మట్టయ్య,బారి. రామారావు,పాయలి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# పెద్ద మారూర్ గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**చిన్నంబావి మీడియా టుడే మే 28**





చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో స్పాన్సర్ల సహకారంతో ఆర్గనైజర్లు రాజ్‌కుమార్, లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామస్థాయి "పెద్ద మారూర్ ప్రీమియర్ లీగ్" క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక ఎస్సై రామన్ గౌడ్, మండల తహసీల్దార్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ కేతపగ జయమ్మ- లక్ష్మయ్యలు పార్టీలకు అతీతంగా పాల్గొని ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించిన అతిథులు అనంతరం క్రీడాకారులతో పరిచయం చేసుకుని కొద్దిసేపు సరదాగా బ్యాటింగ్ చేస్తూ యువతను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ యువత మద్యం, మత్తు పదార్థాలు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. యువకులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్గాం గ్రామంలో టిప్పర్ ఢీ కొని వ్యక్తి మృతి

**భైంసా మే 28 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



టిప్పర్ ఢీ కొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎగ్గాం గ్రామంలో చోటు చేసుకొంది ఎస్సై వివరాలు ప్రకారం ఎగ్గాం గ్రామానికి చెందిన కొర్వా శివయ్య అదే గ్రామ శివారంలో చెరువులో నల్ల మట్టి తరలిస్తున్న పనులు దగ్గర ద్విచక్ర వాహనం తీసుకొని వెళ్ళారు టిప్పర్ మట్టి నింపుకుని వెళ్తున్న క్రమంలో టిప్పర్ డ్రైవర్ గమనించిక పోవడంతో కొర్వా శివయ్య ను ఢీ కొని శరీరం పై టిప్పర్ టైర్ వెళ్ళడంతో అక్కడక్కడే మృతి చెందారని తెలిపారు. అక్కడ జరుగుతున్నా పనులు బంద్ చేసి టిప్పర్ వాహనాన్ని పోలీస్ స్టేషన్ తీసుకోవచ్చు మృత దేహాన్ని భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి మార్చూరి గదిలో భద్రపరిచామని మృతుడు కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కున్నారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి



**భైంసా మే 28 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** మద్యంలో పురుగుల మందు కలిపి ఓ మహిళా మృతి చెందిన సంఘటన భైంసా మండలం మాంజీ గ్రామంలో చోటుచేసుకుంది ఎస్సై సుప్రియ వివరాలు ప్రకారం కుంట శాంతాబాయి చనిపోవడంతో తన కుమారుడు కొన్ని సంవత్సరాలు నుంచి దుబాయ్‌లో ఉంటున్నాడు కోడలుతో పాటు నివాసం ఉంటుంది మృతురాలు కొన్ని నెలలు నుంచి ఆరోగ్య సమస్యలతో బాధపడుతోంది బుధవారం మద్యంలో విషం కలిపి సేవించడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కోసం నిజామాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించింది మృత దేహాన్ని భైంసా ప్రభుత్వ ఆసుపత్రి తీసుకోవచ్చు మార్చురీ గదిలో శవ పరీక్షలు చేసి మృతురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## బీజేపీ ఈడీ పేరుతో చేసే దాడులను ఖండిస్తున్నాం

**- కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం - - ప్రశ్నించే వ్యక్తులే లక్ష్యంగా దాడులు**

**మల్లేశం సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి**



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 28** కేరళ ముఖ్యమంత్రి సిపిఐ(యం)పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు పినరై విజయన్ ఇంటిపై ఈడీ సోదాలు బీజేపీ చేస్తున్న రాజకీయ దాడులేనని, కేంద్ర దర్యాప్తు సంస్థను దుర్వినియోగం చేస్తూ, ప్రశ్నించే వ్యక్తులనే లక్ష్యంగా దాడులు చేస్తున్నారని, సిపిఎం పార్టీజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోరేంకల మల్లేశం విమర్శించారు. గురువారం రోజున మెదక్ జిల్లా కేంద్రంలో పోస్టాఫీస్ చౌరస్తాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోకేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.ప్రశ్నించే వ్యక్తులే లక్ష్యంగా దాడులు చేస్తూ, కేంద్ర దర్యాపు సంస్థలను మోడీ సర్కార్ దుర్వినియోగం చేస్తుందని, దాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. ఆర్థిక నేరాలకు సభందించి సిపిఎం నాయకుల ఏ ఒక్కరిపై కేసులు నమోదుకాలేదని పేర్కొన్నారు. సిపిఐ(యం) విలువలతో కూడిన నీతివంతమైన పార్టీ అని, కార్పొరేట్ శక్తులనుండి ఇతర పార్టీలు తీసుకున్న విధంగా ఎన్నికల బాండ్లు కూడ తీసుకోలేదని తెలిపారు. ప్రస్తుతం కేరళలో కాంగ్రెస్ నాయకులపై ఆర్థిక వ్యవహారాల విషయంలో అనేక కేసులున్నాయని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సిపిఎం నాయకులను టార్గెట్ చేస్తూ, కేంద్ర దర్యాప్తు సంస్థలతో రాజకీయ దాడి చేస్తుందని విమర్శించ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమ వైఖరి మార్చుకొని, కార్పొరేట్ చేతుల్లో ఉన్న విద్య, వైద్య రంగాలను తమ అధీనంలోకి తీసుకొని దేశంలోని ప్రజలందరికి ఉచ్చిత విద్యా, వైద్యాన్ని అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరై విజయన్ ఇంటిపై ఈడీ దాడిని ప్రజలు ప్రజాతంత్ర వాదులు లౌకికశక్తులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు అజయ్ యాదగిరి సాయిలు, శాఖ కార్యదర్శి కవిత మణి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవార్డు - 2026 కు అనురాగ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎంపిక

**హైదరాబాద్, మే 29 :**



అనురాగ్ యూనివర్సిటీ కి చెందిన ప్రముఖ అధ్యాపకుడు, పరిశుద్ధకుడు డాక్టర్ ఎస్ జయంత్ రెడ్డి తెలంగాణ అవార్డు -2026 కు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. కంప్యూటర్ సైన్స్ మరియు ఆధునిక సాంకేతిక రంగాల్లో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని ప్రకటించారు. నేషనల్ ఎక్స్ లెన్స్ కౌన్సిల్ (చీజుజ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ అవార్డు - 2026 కార్యక్రమంలో డాక్టర్ జయంత్ రెడ్డి ని ఘనంగా సత్కరించనున్నారు . ఈ అవార్డు ప్రధాన మహోత్సవం మే 30,2026 నా హైదరాబాదులోని విశ్వేశ్వరయ్య భవన్లో జరగనుంది. ప్రస్తుతం అనురాగ్ యూనివర్సిటీలో ఆధ్యాత్మిక కొనసాగుతున్న డాక్టర్ జయంత్ రెడ్డి విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ వంటి రంగాల్లో పరిశోధనలు నిర్వహిస్తూ జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో అనేక పరిశోధన వ్యాసాలను ప్రచురించారు. డాక్టర్ ఎస్ జయంత్ రెడ్డి అవార్డుకు ఎంపిక కావడంతో అనురాగ్ యూనివర్సిటీ అధ్యాపకులు విద్యార్థులు సహచరులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు తెలంగాణ రాష్ట్రానికి చెందిన శాస్త్రవేత్తలు ప్రతిభకు ఈ అవార్డు మరింత గుర్తింపు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## నేలకు ఒరిగిన విద్యుత్ స్తంబాలు.పొంచి ఉన్న ప్రమాదం..!

**-చేతికందే ఎత్తులో వేలాడుతున్న తీగలు.**

**-బిక్కుబిక్కుమంటున్న రైతులు.**

**బయ్యారం,,మే28.**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఈ మధ్యకాలంలో వచ్చిన ఈదురుగాలి దుమారానికి అనేక విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.దింతో ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత 15 రోజుల క్రితం గాలి దుమారానికి 11 కెవి విద్యుత్ స్తంభాలు సింగారం,పెంకు తండా గ్రామాల సరిహద్దుల్లో విద్యుత్ స్తంభాలు కింద పడిపోయి దర్శనమిస్తున్న విద్యుత్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆరోపనలు వినిపిస్తున్నాయి. 11 కేవీ విద్యుత్ స్తంభాలు పడిపోవడం వలన జూన్ మాసం నుండి తొలకరిలో వ్యవసాయ పనులకు రైతులు సన్నతమవుతున్న నేపథ్యంలో విద్యుత్ స్తంబాల పునరుద్ధరణ పరులు చేపట్టడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామచంద్రపురం పంచాయతీలో విద్యుత్ తీగలు కిందకు వ్రేలాడుతూ, ట్రాన్స్ఫార్మర్ల వద్ద పిచ్చి మొక్కలతో విద్యుత్ సక్రమంగా సరఫరా కావడం కావడం లేదని,సాంకేతిక సమస్యలతో రాత్రి సమయాలలో కరెంటు పోయి ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు.ఇప్పటికైనా విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాలు పునరుద్ధరించి విద్యుత్ లైన్ల నిర్మాణం చేపట్టాలని,సాంకేతిక సమస్యలు రాకుండా చూడాలని విద్యుత్ అధికారులను వేడుకుంటున్నారు.

# వనపర్తి కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా ఎన్ టి రామారావు జయంతి వేడుకలు

**ఎన్టీ రామారావు సినీ మధుర గీతాలను ఆలపించిన వనపర్తి నాయకులు**



**వనపర్తి మీడియా టుడే న్యూస్ మే 28** వనపర్తి పట్టణ కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో కళాకారుల ఐక్యవేదిక వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ ఎన్ టి రామారావు 103 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఆయన సినీ జీవితంలో ఎన్నో కష్టాలు ఒడిదుడుకులను ఎదుర్కొని సైకిల్ పై పాలు అమ్ముకునే స్థాయి నుండి మహానటుడిగా ఎదిగిన చరిత్ర ఆయనది. సినీ పరిశ్రమలో సాంఘిక, జానపద, పౌరాణిక పాత్రలో నటించి ఔరా అనిపించాడు హిందువులు ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, ఎలా ఉంటారో తెలియదు కానీ ఎన్టీ రామారావు వేసిన ఆ పాత్రలు (శ్రీరాముడు, శ్రీకృష్ణుడు) మాత్రం తెలుగు ప్రజలకు ఎన్టీ రామారావే దేవుడు అన్నంతగా అ పాత్రలో జీవించాడు. తెలుగు ప్రజల జీవన విధానాన్ని మార్చే విధంగా ఎన్నో మంచి చిత్రాలు తీసి ఆయన చిత్రాల ద్వారా ప్రజలను చైతన్య పరచారు. భక్తి సినిమాలు, అభ్యుదయ సినిమానులు తీసి తెలుగు రాష్ట్రాల్లో ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. ఇలా ఆయన గురించి చెప్పాలంటే ఒక గ్రంథమే అవుతుంది. ఇలాంటి గొప్ప కళాకారులను (మహనీయులను) స్మరించుకోవడం తెలుగు ప్రజలపై ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు. కార్యక్రమంలో వనపర్తి కళాకారులు (గాయకులు) పాల్గొని ఎన్టీ రామారావు సినిమాలోని ఎన్నో మధురమైన పాటలను పాడి శ్రోతలను అలరించారు రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలను ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు నందిమల్ల రాములు (గాయకులు), డి రవిప్రసాద్ (జర్నలిస్టు ఒ గాయకులు), గంధం రాజు (హెల్త్ అసిస్టెంట్ ఒ గాయకులు), గంధం రవి మరియు గెస్ట్ గా విచ్చేసిన ఆర్ఎమ్ఓ రవిశంకర్ (గాయకులు), ఎస్ రవిప్రసాద్ గౌడ్ టీచర్ ఒ గాయకులు, హెచ్ గోవింద్ టీచర్ ఒ గాయకులు, వెంకట్ టీచర్ ఒ గాయకులు, నందిమల్ల సాంబయ్య, ఎం సంజీవ్, డీఎస్పీ నాయకులు భీముడు, సూర్య ప్రకాష్, డి గట్టయ్య, బి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం


**అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ములుగు జిల్లా మంగపేట మండలం మే28(మీడియా టుడే)**

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.గురువారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై, మంగపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఆడబిడ్డల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని, చట్టబద్ధమైన వయస్సు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని,



బాలికల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, మంగపేట తహసీల్దార్ తోట రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం మంత్రి సీతక్క

**ములుగు జిల్లా**

**గోవిందరావుపేట మండలం మే28(మీడియా టుడే)**



రాష్ట్రంలోని మహిళలందరి సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. గురువారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో ఏర్పాటు చేసిన 'మహిళా సాధికారత సమావేశం'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రుణాల ద్వారా బస్సులు, పెట్రోల్ బంకులు నడుపుకునేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని పేర్కొన్నారు.మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కీలక పథకాలు మహాలక్ష్మి పథకం రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం.కనిష్ఠ ధరలకే గ్యాస్ కేవలం ?500 లకే గ్యాస్ సిలిండర్ సరఫరా.ఉచిత విద్యుత్గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్.ఆర్థిక చేయూత మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు.మహిళా శక్తి క్యాంటీన్లు: సొంతంగా వ్యాపారాలు చేసుకునేందుకు ప్రత్యేక రుణాలు.సామాజిక భద్రత మహిళా సంఘం సభ్యురాలు ప్రమాదవశాత్తు మరణిస్తే ?10 లక్షల బీమా సౌకర్యం.సొంత భవనాలు సంఘాల కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా మహిళా భవనాల నిర్మాణం.ప్రతి మహిళా పొదుపు సంఘాల్లో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా, జిల్లా మహిళా నాయకులు, వివిధ మండలాల మహిళా అధ్యక్షురాళ్లు, మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్లు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘాల బలోపేతమే ప్రధాన లక్ష్యం

**జిల్లా ఇన్చార్జ్ దేమె యాదగిరి**



**మెదక్ జిల్లా మే 28 మీడియా టుడే** : తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో మున్నూరుకాపు సంఘాల ప్రతినిధుల సమావేశం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జ్, రామాయంపేట మాజీ కౌన్సిలర్ దేమె యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు మామిళ్ల అంజయ్య, రాష్ట్ర కార్యదర్శి నీలం నర్సింలు పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లాలో సంఘాల బలోపేతం, కొత్త కమిటీల నియామకం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా దేమె యాదగిరి మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘాలను గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత పటిష్టం చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజ అభివృద్ధికి సంఘటిత శక్తి ఎంతో అవసరమని, యువత, మహిళలు సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. జిల్లాలోని ప్రతి మండలంలో సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేస్తూ త్వరలోనే మండల, యూత్, మహిళా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా జుక్కల్ నియోజకవర్గంలో సంఘ విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల కుటుంబ సర్వేను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సర్వే ద్వారా సామాజిక వర్గాల వాస్తవ పరిస్థితులు వెలుగులోకి వస్తాయని, భవిష్యత్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థంగా అమలయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సమాజానికి సంబంధించిన హక్కులు, అవకాశాల సాధనలో ఐక్యతే ప్రధాన బలమని ఆయన అన్నారు.సమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ మున్నూరుకాపు సమాజ అభ్యున్నతికి సంఘం మరింత క్రియాశీలకంగా పనిచేయాలని అభిప్రాయపడ్డారు. గ్రామ స్థాయిలో సభ్యత్వ నమోదు చేపట్టి యువతను సంఘ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్ఐసి భాస్కర్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు అనుమాల రామ్ కుమార్, ఆర్మీ రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రాజలింగం, వివిధ మండలాల ప్రతినిధులు, యువ నాయకులు, మహిళా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేసినందుకు దేమె యాదగిరి తో పాటు కుల బాంధవులకు రాష్ట్ర కార్యదర్శి నీలం నర్సింలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.